AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com

BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 120 | ఆదివారం 17, డిసెంబర్ 2023 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

ఆ పాపాలకు సంపూర్ణ బాధ్యత మీదే

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ సభ్యుల మధ్య మాటల యుద్ధం జరిగింది. అనంతరం గత పదేళ్ల పాలనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు.

- బీఆర్ఎస్ హయాంలో ప్రజాస్వామ్యం ఖూనీ
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం
- కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తీర్పు
- మేం అనే అహాన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టారు
- గత పదేళ్ల పాలనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

మోడీ ప్రభుత్వంపై రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు

ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

లోక్‌సభలో దుండగుల చొరబాటు ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. కేంద్రప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. నిరుద్యోగం వల్లే ఈ ఘటన జరిగిందని మీడియాతో వ్యాఖ్యానించారు. 'పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యం నిజంగానే జరిగింది. కానీ అది ఎందుకు జరిగిందనేది ముఖ్యం. అందుకు కారణం నిరుద్యోగం. మోడీ విధానాల వల్ల దేశ ప్రజలకు ఉపాధి దొరకడం లేదు. ప్రస్తుతం దేశ పౌరులు ఎదుర్కొంటున్న అది పెద్ద సమస్య నిరుద్యోగం' అని రాహుల్ కేంద్రప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. ద్రవ్యోల్బణంతోనూ ప్రజలు సతమతమవుతున్నారని వెల్లడించారు.

ఆవేశం ఎందుకు భట్టి అన్నా..

2లో

మొదటి రోజే ఇంత భయపడితే ఎట్ల..?

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మొదటి రోజే ఇంత భయపడితే ఎట్ల..? మంత్రులు ఉలిక్కి పడటం సరికాదు అని కేటీఆర్ అన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

వార్త 2లో

కేటీఆర్ వ్యాఖ్యలు సరైనవి కావు

బీఆర్ఎస్, మజ్లిస్, బీజేపీ పార్టీలు కలిపి 54 మంది ఎమ్మెల్యేలం ఉన్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడుతున్నారని ఆ వ్యాఖ్యలు సరైనవి కావని.. ఇది మంచి పద్ధతి కాదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.

కొత్త రేషన్ కార్డులపై త్వరలో నిర్ణయం మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

పౌరసరఫరాలశాఖ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆ శాఖ రూ.56 వేల కోట్ల అప్పుల్లో ఉందని వెల్లడించారు. గత పాలకుల వల్ల పౌర సరఫరాల శాఖలో అనేక తప్పిదాలు జరిగాయని ఆరోపించారు. 12 శాతం మంది రేషన్ బియ్యం తీసుకోవడం లేదని చెప్పారు. పేదలకు నాణ్యమైన రేషన్ బియ్యం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైదరాబాద్?లో పౌరసరఫరాలశాఖపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. యాసంగి, వర్షాకాలంలో ధాన్యం ఉత్పత్తిపై అధికారులతో ఉత్తమ్ చర్చించినట్లు చెప్పారు. మిల్లింగ్ సామర్థ్యం, బియ్యం నాణ్యతపై అధికారులు వివరించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీసినట్లు వెల్లడించారు. రేషన్ బియ్యాన్ని కొందరు పక్కదారి పట్టిస్తున్నారని ఉత్తమ్ ఆరోపించారు. కొత్త రేషన్ కార్డు దరఖాస్తులపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. మిల్లర్ల సమస్యలపైనా అధికారులతో చర్చించామన్న మంత్రి.. గ్యాస్ సిలిండర్ హామీని వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

20కి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాయిదా

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 20వ తేదీకి వాయిదా పడ్డాయి. అంతకుముందు గవర్నర్ ప్రసంగానికి సభ్యులంతా ఆమోదం తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్ మధ్య తీవ్ర వాదనలు జరిగాయి. బీఆర్ఎస్ వైఫల్యాలపై ముఖ్యమంత్రి విరుచుకుపడగా.. అటు ప్రతిపక్ష నేత కేటీఆర్ ధీటుగా సమాధానమిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విరుచుకుపడ్డారు. 50ఏళ్ల కాంగ్రెస్ పాలనలో విధ్వంసం తప్ప.. ఏముంది చెప్పుకోవడానికి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విధ్వంసం, రాచరిక పోకడలు అవలంభించారని మండిపడ్డారు. ఇలా శనివారం అసెంబ్లీ హాట్ హాట్ గా కొనసాగింది.

ప్రజల తీర్పు చూసైనా ప్రతిపక్షం రియలైజ్ కావాలి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును చూసైనా ప్రతిపక్షం రియలైజ్ కావాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో దుద్దిళ్ల మాట్లాడారు ఇందిరమ్మ రాజ్యంలోనే సామాజిక న్యాయం జరుగుతుందని, రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుతున్నారని చెప్పారు.ఎస్సీ, ఎస్టీ అణగారిన వర్గాల నిరుపేద ప్రజలకు భూములు, ఇండ్లు, పోడు భూములన్ని కూడా ఇందరిమ్మ రాజ్యంలోనే వచ్చాయని గుర్తు చేశారు. కాంగ్రెస్‌ను గెలిపించామని చెబుతున్న హరీష్‌రావు దగ్గర ఎంతమంది ఎమ్మెల్యేలు ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజల తీర్పు చూసైనా ప్రతిపక్షాలు రియలైజ్ కావాలన్నారు.

కేసీఆర్ కుటుంబంతో సహా బీఆర్ఎస్ నేతల పాస్ పోర్టులను సీజ్ చేయాలి

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

ప్రజల సొమ్మును దోచుకుతిన్న కేసీఆర్ కుటుంబం సహా బీఆర్ఎస్ నాయకుల పాస్ పోర్టులను సీజ్ చేయాలని లేకపోతే దేశం విడిచిపోయే ప్రమాదం ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం నాడు కరీంనగర్‌లోని ఈఎన్ గార్డెన్‌లో పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ పదాధికారుల సమావేశం జరిగింది. కరీంనగర్, వేములవాడ జిల్లాల అధ్యక్షుల తో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి సహా మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఆ పైస్థాయి నాయకులంతా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అలాగే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశాలను వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు.

ఆయన వల్లే కాంగ్రెస్‌కు దగ్గరయ్యాం

దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వైఖరి వల్లే మజ్లిస్ కాంగ్రెస్ పార్టీకి దగ్గరయిందని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తెలిపారు. శనివారం నాడు అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... ఇప్పుడున్న ప్రభుత్వం మదర్సా బోర్డు ఏర్పాటు చేయాలి. పోటీ పరీక్షలను ఉర్దూ మీడియంలో కూడా నిర్వహించాలని చెప్పారు.

వార్త 2లో


నీకు బస్సు ఛార్జీలు మూడువేలు మిగిలాయి కదా! జీతంతో పాటు ఆ డబ్బులు కూడా కలిపి ఇవ్వాలని తెలియదా!
500
వడ్డేపల్లి వెంకటేశ్వర్

కాంగ్రెస్‌కు భిక్ష పెట్టిందే టీఆర్ఎస్..

జీవం పోసిందే కేసీఆర్ : హరీశ్‌రావు

2004 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి జీవం పోసిందే టీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఉట్టిగనే తమకు పదవులు ఇచ్చిందని రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని హరీశ్‌రావు మండిపడ్డారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఎమ్మెల్యే కాకుండానే హరీశ్‌రావును మంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని రేవంత్ చేసిన వ్యాఖ్యలకు హరీశ్‌రావు వివరణ ఇచ్చారు.

కేటీఆర్ వ్యాఖ్యలు సరైనవి కావు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్, మజ్లిస్, బీజేపీ పార్టీలు కలిపి 54 మంది ఎమ్మెల్యేలం ఉన్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడుతున్నారని ఆ వ్యాఖ్యలు సరైనవి కావని.. ఇది మంచి పద్ధతి కాదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం నాడు అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ...“ అసెంబ్లీని ఎక్కువ రోజులు నడపాలి. ఈ సమావేశాలకు ప్రతిపక్షం సహకరించాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి చాలా నిధులు రావాల్సి ఉంది. బీఆర్ఎస్ చేసిన తప్పులను చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్లాలి. ఈ ప్రభుత్వం ఎంత కాలం ఉంటుందో చూస్తామని బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు అనడం సరైంది కాదు. కొంత మంది ఎమ్మెల్యేలు అతి ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు” అని కూనంనేని సాంబశివరావు తెలిపారు.

ఆయన వల్లే కాంగ్రెస్‌కు దగ్గరయ్యాం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వైఖరి వల్లే మజ్లిస్ కాంగ్రెస్ పార్టీకి దగ్గరయిందని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తెలిపారు. శనివారం నాడు అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... ఇప్పుడున్న ప్రభుత్వం మదర్సా బోర్డు ఏర్పాటు చేయాలి. పోటీ పరీక్షలను ఉర్దూ మీడియంలో కూడా నిర్వహించాలని చెప్పారు. ఇమామ్‌లకు రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాతబస్తీ అభివృద్ధిలో సర్కార్‌కు సహకరిస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మొన్నటి ఎన్నికల్లో ఒక్క ముస్లిం అభ్యర్థిని కూడా గెలిపించుకోలేకపోయాయని చెప్పారు. ఆ రెండు పార్టీలు ముస్లింలను పెద్దగా పట్టించుకోలేదని అక్బరుద్దీన్ మండిపడ్డారు.

ఆవేశం ఎందుకు భట్టి అన్నా..

మొదటి రోజే ఇంత భయపడితే ఎట్ల..?

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మొదటి రోజే ఇంత భయపడితే ఎట్ల..? మంత్రులు ఉలిక్కి పడటం సరికాదు అని కేటీఆర్ అన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.పదేండ్లు విధ్వంసం జరిగిందన్నారు. మరి 50 ఏండ్ల విధ్వంసం గురించి కూడా మాట్లాడాల్సిన అవసరం ఉంది. జీవన విధ్వంసం చెప్పాలి. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి పేరు ప్రస్తావించారు. గత ముఖ్యమంత్రుల పేర్లు తీసుకున్నారు. పొన్నం ప్రభాకర్ ఏపీ చరిత్ర మాట్లాడొద్దు అంటారు. పాపం వారి సభ్యుడే వారిని ఇరికిస్తున్నారు. వాస్తవాలు చెప్పాలి కదా..? సాగునీరు, తాగునీరు, కరెంట్ ఇవ్వలేని అసమర్థత గురించి చెప్తే ఉలికిపాటు ఎందుకు..? అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంత్రులు ఉలిక్కిపడుతున్నారు..

ఇది మొదటి రోజు. మొదటి రోజే ఇంత భయపడితే ఎట్ల సర్.. ఒక్కోక్క మంత్రి లేచి ఉలిక్కి పడి మాట్లాడుతున్నారు. నిర్మాణాత్మకమైన సూచనలు తప్పకుండా చేస్తాం. కొత్త ప్రభుత్వం వచ్చింది తొందరపడకండి.. ఒక మూడు నెలలు సమయమిద్దాం.. ఎట్లాగు అట్టర్ ఫ్లాప్ అయితారు. కానీ మూడు నెలలు సమయం ఇద్దాం అని కేసీఆర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు.

రేవంత్ వ్యాఖ్యలను అసెంబ్లీ రికార్డుల నుంచి తొలగించాలి : మహేశ్ బిగాల

హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో ఎన్ఆర్ఐలపై చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ మహేశ్ బిగాల తీవ్రంగా ఖండించారు. ఎన్ఆర్ఐ అంటే నాన్ రిలయబుల్ ఇండియన్ అని సీఎం వ్యాఖ్యనించడం ఎన్ఆర్ఐలను అవమానించడమేనని అన్నారు. ఎన్నారైలు అంటే నాన్ రెసిడెంట్ ఇండియన్స్ అని సరిదిద్దుకోవాలని సూచించారు. గౌరవ సభలో అందరి మర్యాదలు కాపాడేటట్టు ఉండాలని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎన్ఆర్ఐలు భారత ఆర్థిక వ్యవస్థ కు చేదోడు వాదోడుగా ఉంటున్నారని గుర్తు చేశారు. విదేశి డబ్బును తమతమ కుటుంబాలకు పంపడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని

ఆ పాపాలకు సంపూర్ణ బాధ్యత మీదే

బీఆర్ఎస్ హయాంలో ప్రజాస్వామ్యం ఖూనీ

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం

కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు తీర్పు

మేం అనే అహాన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టారు

గత పదేళ్ల పాలనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ సభ్యుల మధ్య మాటల యుద్ధం జరిగింది. అనంతరం గత పదేళ్ల పాలనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఏమిరా.. ఏమిరా తెలంగాణ అంటూ కేసీఆర్ పోకడలను ఉద్దేశించి అందెశ్రీ రాసిన కవితతో సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు తీర్పు ఇచ్చారని.. మేం అనే అహాన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టారని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు విలక్షణ తీర్పు ఇచ్చారన్నారు. తెలంగాణ ప్రజలను సభ్యులు నిరాశపరిచారని.. పాలన కుటుంబపాలనకే పరిమితమవుతుందని నిరూపించారని ఎద్దేవా చేశారు. కాగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనగా.. సీఎం ప్రసంగానికి ఎమ్మెల్యేలు అడ్డు తగిలారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు సముదాయించారు. ప్రగతి భవన్ ప్రజల కోసమే నిర్మించారని.. అది ఇప్పుడు జరుగుతుందని

సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రగతిభవన్ గడీని తెలంగాణ ప్రజలు కోసం బద్దలుకొట్టామన్నారు. ఈటల, గద్దర్‌ను ప్రగతిభవన్‌లోకి రానివ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. సభలో సభ్యుల తీరు సరిగా లేదని.. కాంగ్రెస్‌కు ఇంత పెద్ద అవకాశం ప్రజలు కల్పించారని రేవంత్ తెలిపారు. ఎంతో మంది సీనియర్లు ఉన్నా వాళ్లకు బీఆర్ఎస్ పార్టీ అవకాశం ఇవ్వలేదని రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ప్రజల సమస్యలు వినడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మేనేజ్‌మెంట్ కోటా అంటూ కేటీఆర్‌పై రేవంత్ విమర్శలు చేశారు. అమరుల కుటుంబాలకు కనీస గౌరవం ఇచ్చిందా అని.. ఉద్యమాల పార్టీ.. ధర్నా చౌక్‌ను ఎందుకు తొలగించిందని ప్రశ్నించారు. తొలి కేబినెట్‌లోనే గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించామని స్పష్టం చేశారు. కేబినెట్ నిర్ణయాలకు శాసనసభలో చట్టబద్ధత కల్పిస్తామన్నారు. అమరుల కుటుంబాలను అవమానించిందని.. పార్టీ ఫిరాయించవారికి ఇచ్చిన మర్యాద అమరుల కుటుంబాలకు ఇవ్వలేదన్నారు.

ఆ పాపాలకు సంపూర్ణ బాధ్యత మీదే : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : “గత పాలన గురించి ప్రతిపక్ష సభ్యులు పదే పదే మాట్లాడుతున్నారు.. అప్పటి ప్రభుత్వంలో మీదే ప్రధాన భాగస్వామ్యం. ఆ పాపాలకు సంపూర్ణ బాధ్యత మీదే” అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతలపై మండిపడ్డారు. మాట్లాడితే గత పాలనలో అలా జరిగింది ఇలా జరిగిందని విమర్శించడాన్ని ఆయన తప్పుబట్టారు. మాజీ సీఎం కేసీఆర్ కు రాజకీయంగా అవకాశాలు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని, పార్టీ యూవజన సంఘం వైస్ ప్రెసిడెంట్ గా, ఆ తర్వాత ఎంపీగా, మంత్రిగా ఆయనను గౌరవించిందని గుర్తుచేశారు. ఆయన కుటుంబానికి చెందిన మరో వ్యక్తిని (హరీశ్ రావును ఉద్దేశిస్తూ) ఎమ్మెల్యేగా గెలవకున్నా మంత్రిగా చేసి ఆపై ఎమ్మెల్యేగా గెలిచేందుకు సహకరించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వివరించారు. గత పాలనలో పాపాలు జరిగాయంటున్నారు.. నిజంగానే పాపాలు జరిగి ఉంటే అప్పట్లో అధికారంలో భాగస్వాములుగా ఉన్నది మీరే కాబట్టి వాటికి సంపూర్ణ బాధ్యత కూడా మీదేనని కేటీఆర్ ఆరోపణలను రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. ఇప్పుడు పాలక పక్షంలో ఉన్న నేతల కంటే ప్రతిపక్ష సభ్యులే గత ప్రభుత్వాల్లో కీలకంగా వ్యవహరించారని చెప్పారు. పోతిరెడ్డి పాడుకు గండి పెట్టి నీళ్లు తరలించినపుడు ఇక్కడ ఇప్పుడున్న ప్రతిపక్ష నేతలు ఎవ్వరూ మాట్లాడలేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కీర్తిశేషులు నాయిని నర్సింహారావు అప్పట్లో కడప ఇంచార్జిగా ఉన్నారని చెప్పారు. అయితే, పోతిరెడ్డిపాడు విషయంలో కొట్లాడింది మాత్రం కీర్తిశేషులు పి.జనార్ధన్ రెడ్డి అని వివరించారు. తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరగనీయొద్దని, కృష్ణా జలాల్లో మా వాటా నీళ్లు మాకు ఇవ్వాల్సిందేనని పీజేఆర్ సొంత పార్టీపై, సొంత ప్రభుత్వంపై కొట్లాడారని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ఏం చేసింది.. ఆర్థిక విధ్వంసం ఎలా జరిగింది, పదేళ్ల పాలనలో చేసిన వ్యవహారాలపై సంపూర్ణంగా చర్చిద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మీకు మనసుంటే.. తెలంగాణ అభివృద్ధిని నిజంగా కోరుకుంటే మా పాలనకు సంబంధించిన విజన్ డాక్యుమెంట్ చదివిన గవర్నర్ ప్రసంగానికి అభినందలు తెలపాలని అన్నారు. లేదు మేము ఇలాగే ఉంటామని అంటే పిల్లి శాపనార్థాలకు ఉట్లు తెగిపడయంటూ రేవంత్ రెడ్డి ప్రతిపక్ష సభ్యులను ఎద్దేవా చేశారు. ప్రభుత్వ విజన్ డాక్యుమెంట్ కు సంబంధించి సహేతుకమైన సలహాలు సూచనలు ఎవరు ఇచ్చినా స్వీకరిస్తామని చెప్పారు. ప్రతిపక్షాలను గౌరవించే సంప్రదాయం కాంగ్రెస్ పార్టీకి ఉందని ఆ సంప్రదాయాన్ని తమ ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

కాంగ్రెస్‌కు భిక్ష పెట్టిందే టీఆర్ఎస్..

జీవం పోసిందే కేసీఆర్ : హరీశ్‌రావు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

2004 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి జీవం పోసిందే టీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఉట్టిగనే తమకు పదవులు ఇచ్చిందని రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని హరీశ్‌రావు మండిపడ్డారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఎమ్మెల్యే కాకుండానే హరీశ్‌రావును మంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని రేవంత్ చేసిన వ్యాఖ్యలకు హరీశ్‌రావు వివరణ ఇచ్చారు.శాసనసభ్యుడు కాకుండా తనను మంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని సీఎం మాట్లాడారు. ఆ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత టీఆర్ఎస్ పార్టీది. చంద్రబాబు హయాంలో కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కని కాంగ్రెస్ పార్టీకి జీవం పోసింది కేసీఆర్, టీఆర్ఎస్ పార్టీ. ఆ రోజు ప్రణబ్ ముఖర్జీతో హిమాచల్ భవన్‌లో చర్చలు జరిగినప్పుడు వెంకటస్వామి, మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి, కేసీఆర్, ఆలే నరేంద్ర నేను ఆ చర్చల్లో ఉన్నాను. పొత్తుల చర్చలు జరిగినప్పుడు తప్పకుండా ఈ రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తామని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నా ఇంట్లో కూర్చొని తెలంగాణ రాష్ట్రం తీసుకొని పో అని ప్రణబ్ అన్నారు. మేం పొత్తు పెట్టుకోవడం వల్లే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. మీరు ఏదో గెలిస్తే మాకు పదవులు ఇవ్వలేదు. మేం కాంగ్రెస్ పార్టీకి భిక్ష పెట్టినం. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సహకరించాం అని హరీశ్‌రావు తెలిపారు.

తెలంగాణ కోసం కేంద్ర మంత్రి పదవిని వదులకున్న చరిత్ర కేసీఆర్‌ది

కేసీఆర్‌ను ఎంపీ చేశామని మాట్లాడుతున్నారు. ఆ రోజు పొత్తు పెట్టుకున్నప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు సోనియా అధ్యక్షతన యూపీఏ సమావేశం జరిగింది. సోనియా గాంధీ కేసీఆర్‌ను కేంద్ర మంత్రి వర్గంలో చేరాలని కోరారు. కానీ కేసీఆర్ ఒక మాట చెప్పారు. కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ లో తెలంగాణ అంశాన్ని పెడితేనే నేను కేబినెట్‌లో చేరుతాను అని చెప్పారు. నేను పదవుల కోసం రాలేదు.. తెలంగాణ కోసం ఢిల్లీకి వచ్చాను అని కేసీఆర్ చెప్పారు. కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో పెట్టించి, నాటి ఉభయసభలను ఉద్దేశించి చేసిన రాష్ట్రపతి ప్రసంగంలో సంప్రదింపుల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయిస్తామని చెప్పించింది కేసీఆర్. షిప్పింగ్ పోర్ట్ ఫోలియో ఇస్తే.. డీఎంకే పార్టీ మాకు ఆ శాఖ ఇవ్వాలని, లేదంటే యూపీఏ నుంచి బయటకు పోతామని చెబితే.. ఈ పోర్ట్‌పోలియో అవసరం లేదు. నేను తెలంగాణ కోసం వచ్చానని కేంద్ర మంత్రి పదవిని కేసీఆర్ స్వచ్ఛందంగా వదులుకున్నా చరిత్ర కేసీఆర్‌ది టీఆర్ఎస్ పార్టీది అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

శ్రీవారి భక్తులకు పదిరోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం : టీటీడీ

తిరుమల, అక్షిత ప్రతినిధి :

తిరుపతి దేవస్థానం భక్తులకు శుభవార్త చెప్పింది. శ్రీవారి ఆలయంలో పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నట్లు తెలిపింది. ఈ నెల 23 నుంచి జనవరి ఒకటో తేదీ వరకు వైంకుఠ ద్వారాన్ని తెరిచి భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పింది.

వైకుంఠ ద్వార దర్శనం విశిష్టత..

వైకుంఠంలో శ్రీమహావిష్ణువుకు ఒక రోజు అంటే భూలోకంలో ఒక సంవత్సరం అని అర్థం. అదేవిధంగా అక్కడ పగలు 12గంటలు ఇక్కడ 6 నెలలు ఉత్తరాయణం, రాత్రి 12 గంటలు ఇక్కడ ఆరు నెలలు దక్షిణాయణం. వైకుంఠంలో తెల్లవారుజామున 120 నిమిషాలు భూలోకంలో 30 రోజులతో సమానం. దీన్ని ధనుర్మాసంగా పిలుస్తున్నాం. తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో 40 నిమిషాలు శ్రీమహావిష్ణువు దేవతలకు, ఋషులకు దర్శనమిస్తారు. ఇది వైకుంఠంలో ఆ కాలమానం ప్రకారం ప్రతిరోజు జరిగే ప్రక్రియ. భూలోకం కాలమానం ప్రకారం సంవత్సరంలో ఒకసారి జరిగే ప్రక్రియగా కనిపిస్తుంది. ఈ 40 నిమిషాలు భూలోకంలో 10 రోజులకు సమానం కాబట్టి వైష్ణవాలయాల్లో పది రోజుల్లో వైకుంఠ ద్వార దర్శనం చేసుకుంటే శ్రీమహావిష్ణువును ప్రత్యక్షంగా దర్శనం చేసుకున్న భాగ్యం కలుగుతుంది భక్తుల విశ్వాసం.



‘మూడు నిమిషాల్లో మూడుసార్లు మైక్ కట్ చేశారు..

ప్రతిపక్షం గొంతునొక్కేలా ప్రభుత్వం తీరు’

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఆ నాడు తెలంగాణ ఉద్యమం జరిగిన సమయంలో రేవంత్‌రెడ్డి ఎక్కడ ఉన్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం ఆయన మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష గొంతునొక్కేలా ప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు. ప్రొటెస్ట్ చేయడానికి కూడా అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. మూడు నిమిషాల్లో మూడుసార్లు మైక్ కట్ చేశారన్నారు. కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసిందని.. చెప్పేవి శ్రీరంగ నీతులు.. చేసేవి ఏంటో ప్రజలు గమనిస్తున్నారన్నారు. మాకు మైక్ ఇవ్వడానికి ఎందుకు భయపడుతున్నారంటూ ప్రశ్నించారు.మేమం మాట్లాడితే మైక్‌లు కట్ చేసి సభను వాయిదా వేశారన్నారు. కాంగ్రెస్ వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. పీవీ నరసింహారావుకు గుంటెడు భూమి కూడా ఇవ్వలేదన్నారు. ఎన్నికల ప్రచారంలో చెప్పినట్టు అన్నీ అబద్ధాలు చెబుతున్నారని, ప్రజాస్వామ్యబద్ధంగా ఉంటామని చెప్పి గొంతు నొక్కుతున్నారన్నారు. అమరవీరులను బీఆర్ఎస్ ప్రభుత్వం గౌరవించిందని గుర్తుచేశారు. సీఎం రేవంత్ అన్నీ స్వీపింగ్ కామెంట్ చేస్తున్నారని.. తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల గురించి మాట్లాడి నైతిక హక్కు రేవంత్‌కు లేదన్నారు. రేవంత్‌కు ఉద్యమం గురించి మాట్లాడే హక్కు లేదని.. ఆ నాడుఉద్యమకాలంలో రేవంత్ ఎక్కడనున్నరన్నారు.కానిస్టేబుల్ కృష్ణయ్య కుటుంబాన్ని అక్కున చేర్చుకున్నామన్నారు. వ్యవసాయ వృద్ధిరేటులో తెలంగాణ రెండోస్థానంలో నిలిచిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో 1.20లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఒక ఏడాదిలో 24లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని.. వ్యవసాయ వృద్ధిరేటులో నేడు తెలంగాణ రెండోస్థానంలో ఉన్నదన్నారు. మిరపపంటలో తెలంగాణ నెంబర్ వన్ ఉందన్నారు. మేం సంపద పెంచినం.. పేదలకు పంచామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని.. రైతుబీమా ఎందుకని రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణలో రైతు ఆత్మహత్యలు తగ్గాయన్నారు.కేసీఆర్ పాలనలో భూగర్భ జలాలు పెరిగాయని.. తెలంగాణలో ఆరున్నర మీటర్ల మేరకు భూగర్భ జలాలు పెరిగిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో సాగు విస్తీర్ణం భారీగా పెరిగిందని. బోర్ల కింద, ప్రాజెక్టుల కింద ఆయకట్టు పెరిగిందని తెలిపారు. చంద్రబాబు పాలమూరును దత్తత తీసుకొని ఎండబెట్టారని.. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా చేసిన చరిత్ర మాదన్నారు. పాలమూరు పచ్చబడేలా చేశామన్నారు. అప్పుడు బలిదేవత అన్న సోనియా ఇప్పుడు దేవత అయ్యింది అంటూ విమర్శించారు. రాజకీయం కోసం కాంగ్రెస్ కపట ప్రేమ చూపిస్తుందని.. తెలంగాణ అమరుల చావుకు సోనియాగాంధీ కారణం కాదా?.. సోనియాగాంధీని బలిదేవత అన్నది రేవంత్ కాదా? అంటూ నిలదీశారు.

మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన ఇమామ్ బాయ్

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాదించి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి గా పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధ్యతలు స్వీకరించారు.ఈ సంధర్బంగా మంత్రి పొంగులేటి ని శుక్రవారం ఖమ్మం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు షేక్ ఇమామ్ బాయ్ మంత్రి కి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు షేక్ ఇమామ్ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భవిశ్యత్ లో మరిన్ని పదవులు చేపట్టి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

రాజకీయంగా ఎదుర్కొలేక దాడులు చేయడం సిగ్గుచేటు

కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంగుల వెంకట్ రాజిరెడ్డి

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రాజకీయంగా ఎదుర్కొలేక కాంగ్రెస్ నాయకుడు బత్తుల కృష్ణ బైక్ అర్ధరాత్రి పెట్రోల్ పోసి తగులబెట్టడం దుర్మార్గంమైన చర్య అని కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంగుల వెంకట్ రాజీరెడ్డి అన్నారు.బైక్ తగలబెట్టిన దుండగులను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం బత్తుల కృష్ణను పరామర్శించారు.ఆయన వెంట సర్పంచ్ ఫోరమ్ ల అధ్యక్షుడు గుత్తా నర్సిరెడ్డి, మాజీ సర్పంచి మధుబాబు,గోదాసు పృథ్వీరాజ్ ,సాల్వేరు లింగం,విజయ్ భాస్కర్,నోముల ప్రవీణ్ కుమార్,బట్టే సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మగ్గం శిక్షణ కేంద్రం ప్రారంభం

వరంగల్ , అక్షిత బ్యూరో:

ఐనవోలు మండలం సింగారం 44వ డివిజన్ లో కార్పొరేటర్ అనిత రంజిత్ కుమార్ ల అధ్యక్షతలో ఈ ఉచిత మగ్గం ట్రైనింగు సెంటర్ ను ప్రారంభించారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడబ్ల్యుసి చైర్పర్సన్ అనిల్ చందర్ రావు, జేజేబి గోపికరాని, సిడబ్ల్యుసి మెంబర్ డా, పరికి.సుధాకర్ హన్మకొండ డిసిపివో పి.సంతోష్ కుమార్ చైల్డ్ లైన్ కొర్డినెటర్ సింగారం భాస్కర్ హాజరయ్యారు.మహిళలకు ప్రొత్సహంగా ఈ కార్యక్రమం సిరి సంస్థ వరంగల్, ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవ సంస్థ ఆర్థిక సహాయం తో నిర్వహిస్తున్నట్లు డా,,పరికి.సుధాకర్ అన్నాడు. అదేవిధంగా ఈ శిక్షణ 45 రోజులు ఉంటుంది కావున మహిళలు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పలు సూచనలు ఇవ్వడం జరిగింది..సిడబ్ల్యుసి చైర్పర్సన్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని చూచించారు.జేజేబి గోపికరాని మాట్లాడుతూ మన గ్రామంలో ఈ శిక్షణ ఏర్పాటు చేసినందుకు సుధాకర్ ని అభినందించారు. ప్రతి మహిళ నెర్చుకొనీ మన వర్క్ మనమే వెసుకునెలా ఉండాలి మంచి డిమాండ్ ఉన్న వర్క్ నెర్చుకొని బొటిక్ షాప్ లు పెట్టుకోవాలి అని తెలిపారు. డిసిపివో మాట్లాడుతూ మహిళల మంచిగా ఈ ట్రైనింగు ను వినియోగించుకోవలి అని చూచించారు డివిజన్ కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి మహిళ నెర్చుకొనీ మన వర్క్ మనమే వెసుకునెలా ఉండాలన్నారు.కార్యక్రమం లో భాస్కర్ ఎఫ్ ఎం ఎం ప్రాజెక్టు మెనేజరు ఎర్ర శ్రీకాంత్,కొర్డినేటర్ కరుణ స్వప్న, అనిత తదితరుల పాల్గొన్నారు.

ఖమ్మం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత మహ్మద్ జావేద్‌కి ఎమ్మెల్సీ దక్కేనా....?

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ జావీద్ గత పదేండ్లుగా ఖమ్మం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డారు.ఏన్నో కష్టాలు నష్టాలు కేసులు భరించాడు.కేసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ప్రజా వ్యతిరేఖ విధానాలపై పోరాడారు.కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన ధర్నాలలో రాస్తారోకోలలో పాల్గోన్నారు.అనేక కేసులు భరించాడు.కాంగ్రెస్ పార్టీకి దిక్కులేని సమయంలో అండగా ఉండి ఖమ్మం నగరం రఘునాధపాలెం లో కాంగ్రెస్ పార్టీని నాయకులను కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని కాపాడారు.ఖమ్మం అసెంబ్లీ టిక్కెట్ వచ్చే సమయంలో తుమ్మల నాగేశ్వరరావు రాకతో సీటు దక్కలేదు.దీంతో తుమ్మల గెలుపుకి శక్తి వంచన లేకుండా పనిచేశారు.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో కి ఈ మధ్య కాలంలో వచ్చినవారే ఎంపి గా ఎమ్మెల్సీలుగా పదవులు కావాలని వాళ్ళ అభిప్రాయాలను వారి అనుకుల మీడియా సోషల్ మీడియా ద్వారా ప్రసారం చేస్తున్నారు.పదేండ్లు గా పార్టీ కోసం పనిచేసిన మైనార్టీ నేత కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని సీనీయర్ నేతలు కరుడ గట్టిన కాంగ్రెస్ వాదులు కోరుతున్నారు.ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి కష్టపడ్డవారికి కాకుండా ప్యారాస్యూట్ నేతలకు ఎమ్మెల్యే టిక్కెట్లతో పెద్ద పీట వేశారు.కనీసం ఎమ్మెల్సీ సీట్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి గత 30 ఎండ్లుగా కార్యకర్త స్థాయి నుండి ఏదిగిన ఎకైక మైనార్టీ నేత మహ్మద్ జావేద్ కి ఎమ్మెల్సీ ఇవ్వాలని ముస్లీం మైనార్టీ వర్గాలతో పాటు సినీయర్ కాంగ్రెస్ పార్టీ సైతం కోరుకుంటుంది.మైనార్టీ నేత జావేద్ కి అధిష్టానం రాష్ట్ర కమిటి న్యాయం చేస్తారో లేదో వెచి చూడాలి.

డిస్ట్రిక్ట్ గార్డ్స్ సిబ్బందితో సిపి సమావేశం

వరంగల్,అక్షిత బ్యూరో:

డిస్ట్రిక్ట్ గార్డ్స్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సమావేశమయ్యారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ముందుగా డిస్ట్రిక్ట్ గార్డ్స్ సంబంధించిన వ్యక్తిగత శాఖపరమైన సమస్యలను అడిగితెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో డిస్ట్రిక్ట్ గార్డ్స్ సిబ్బంది పనితీరు బాగుందని. ఇదే రీతిలో రాబోవు రోజుల్లో కోనసాగించాలి. ఈ విభాగంలో పనిచేసే సిబ్బంది ప్రతిరోజు వ్యాయామాన్ని చేస్తు దేహదారుఢ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా సిబ్బందికి ఎద్కెన వ్యక్తిగత సమస్యలు వుంటే తమ తోటి సిబ్బంది లేదా అధికారుల దృష్టికి తీసుకపోవాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను అధిగమిస్తు లక్ష్యంవైపు సాగిపోవాలని పోలీస్ కమిషనర్ సూచించడంతో పాటు రాబోవు రోజుల్లో కీలకమైన సమయాల్లో డిస్ట్రిక్ గార్డ్స్ సిబ్బంది సహకారాన్ని వినియోగించుకోవడం జరుగుతుందని. అలాగే సిబ్బంది సంక్షేమంగా పట్ల కూడా ప్రత్యేక శ్రద్ద కనబర్చడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో క్రైమ్స్ డిసిపి మురళీధర్, అదనపు డిసిపి సంజీవ్, ఏసిపిలు రమేష్,నాగయ్య, ఆర్.ఐలు శ్రీనివాస్, స్పజ్జన్‌రాజ్,శ్రీధర్ పాల్గోన్నారు.

బేటి బచావో బేటి పడావో పై అవగాహన.. సిడిపిఓ చంద్రకళ

అక్షిత న్యూస్ మాదుగులపల్లి:

మండల పరిధిలోని ఇందుగుల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం ఐసిడిఎస్ ఆద్వర్యంలో విద్యార్థులకు బేటి బచావో బేటి పడావో పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ చంద్రకళ బేటి బచావో %--% భేటీ పడవో స్కీమ్ గురించి, మరియు బాలల హక్కులు, చట్టాలు, మరియు బాలలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, అక్రమా రవాణా, మరియు బాల్య వివాహాలు, బాలికల ఆరోగ్య జాగ్రత్తలు, బాల కార్మికుల నివారణ, బాలల హెల్ప్ లైన్ నెంబర్స్-1098, మహిళా హెల్ప్ లైన్ నెంబర్స్-181, మరియు 100 గురించి, తదితర అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి, రజిని,అంగన్వాడీ టీచర్లు నాగమణి, సునంద,ఆశ వర్కర్లు గిరిజ, నాగమణి,ఆర్ బి ఎస్ కే డాక్టర్లు రేష్మ, గణేష్, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

ఘనంగా సుబ్బరామయ్య వర్ధంతి

కోదాడకు సుబ్బరామయ్య సేవలు చిరస్మరణీయంలిటిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

కోదాడ అక్షిత ప్రతినిధి

ఈరోజు కోదాడ పట్టణం మాజీ సర్పంచ్ మరియు మాజీ మార్కెట్ చైర్మన్ యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు మెంబర్ స్వర్గీయ చిట్టా బత్తిని సుబ్బరామయ్య 14 వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సుబ్బరామయ్య సేవలను పట్టణ ప్రముఖులు కొనియాడారు సుబ్బ రామయ్య అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ ఉండేవాడని ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు వారికుమారులు చిట్టాబత్తిని వరప్రసాద్ .నర్సింహరావు. మామిళ్ళపల్లిశివరామయ్య. ముత్తవరపు పాండురంగారావు . ముత్తినేని సైదేశ్వర రావు .తొండపు సతీష్.గుళ్ళ పల్లి సురేష్. షేక్ బషీర్ సురేష్ జానకి రామయ్య .చింతలపాటిశ్రీనివాసరావు. .పాలూరు సత్యనారాయణ. బత్తిని హనుమంతరావు. దండా వీరభద్రం. రాయపుడి వెంకటనారాయణ. మందలపు శేషు.బాణాలకోటిరెడ్డి.నెల్లూరు సునీల్ కుమార్. ఉప్పుగండ్ల శ్రీనివాసరావు. సజ్జాచంద్రశేఖర్.షేక్ ఖాజా.కొత్త రాంబాబు. తుమ్మల నరసింహారావు. గుండెల సూర్యనారాయణ. షేక్ యాకుబ్.షేక్ హబీబ్ . వంగాల పిచ్చయ్య. కొండల్ రెడ్డి.మందలపుశ్రీనివాసరావు.షేక్ బాగ్దాద్.కె ప్రదీప్. బాచం వెంకటేశ్వరావు. కొడారు అనిల్.యం శ్రీధర్. నాయుడు. అశోక్.మల్లెలజగన్. తదితరులుపాల్గొన్నారు.



అర్ధరాత్రి వేళ పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనీఖీ చేసి సిపి

వరంగల్, అక్షిత బ్యూరో:

రాత్రి సమయాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరు పరిశీలించేందుకు గాను గత అర్ధరాత్రి సమయంలో గీసుగొండ, సంగెం పోలీస్ స్టేషన్లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మిక తనీఖీ చేసారు. ఈ తనీఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించడంతో పాటు, పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను పోలీస్ కమిషనర్ అడిగితెలుసుకోవడంతో పాటు, రాత్రి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను పోలీస్ కమిషనర్ ఆరా తీసారు. అలాగే పెట్రోలింగ్ వాహనం పనతీరును పోలీసు కమిషనర్ పరిశీలించడంతో పాటు, రాత్రి సమయాల్లో సిబ్బంది నిర్వహించాల్సిన విధులు పెట్రోలింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ఎన్నికల ప్రశాంతంగా ముగిసాయి. ఇకపై రోజువారి పోలీసింగ్ అధికారులు దృష్టిపెట్టాలని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌లో అందుబాటులో వుండాలని, రాత్రి సమయాల్లో పెట్రోవాహనాలను వినియోగిస్తు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాల్సి వుంటుందని, అలాగే స్థానికంగా ముందస్తు సమచారాన్ని సేకరించాల్సిన బాధ్యత సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందిపై వుందని. విధుల్లో ఆలసత్వంతో వ్యవహరించవద్దని, నిరంతరం అప్రమత్తంగానే వుండాలని, పోలీస్ స్టేషన్లను పరిశుభ్రంగా వుంచడంతో పాటు పోలీస్ స్టేషన్ పరిసరాలను ఆహ్లాదకరమైన వాతవరాన్ని ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను అదేశించారు.

ప్రొఫెసర్ కోదండరాంని కలిసిన తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

వీఆర్వోల సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు రాష్ట్ర కమిటీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో కలిసి మెమొరాండం ఇచ్చారు.జీవో ఎమ్ ఎస్ 121 23 జులై 2022 ద్వారా వీఆర్వోలకు జరిగిన అన్యాయము గురించి వివరించగా సానుకూలంగా స్పందించి మీరు తెల్పిన సమస్యలను స్టడీ చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకుందామని తెలిపారు.తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన ప్రత్యేక హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్ మీరా చీమల నాగేంద్ర బాబు ధారవత్ భాస్కర్ శీలం నరేంద్రప్రసాద్ బంక కృష్ణ వాంకుడోత్ వెంకన్న దన్నూరి బాలరాజు ఇఫ్తకార్ హైమద్ రాంబాబు తురక వీరభద్రం విజయ్ ఉప్పలి వెంకటేశ్వర్లు సురేందర్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే విద్యుత్ గ్రీవెన్స్

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే కన్సూమర్ గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని సీజీఆర్ఎఫ్ చైర్ పర్సన్ పి.నాగేశ్వర్ తెలిపారు .పట్టణ కేంద్రంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో శనివారం సీజీ ఆర్ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రేసాల్ ఫోరం) హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యుత్ వినియోగదారుల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. వాటిని డిపార్ట్మెంట్ నియమ నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీజిఆర్ఎఫ్ ఇండిపెండెంట్ మెంబెర్స్ కే.వెంకట నరేశ్, ఆర్.రాజేశ్వరీ,డిఈ బి.విజయభాస్కర్ రెడ్డి, ఏడిఈ.సీహెచ్.నరేష్ కుమార్ రెడ్డి, ఏఈలు జే.నర్సింహ,వి. మచ్చెందేర్, ఏఓ పి.శ్రీనివాస్, సబ్ఇంజనీర్స్ జి.సత్యపాల్ రెడ్డి, బి. మత్స్యగిరి గౌడ్, లైన్ ఇన్స్పెక్టర్ జి.సోమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శిగా కంది కట్ల రాజు ...

నంగునూర్, అక్షిత ప్రతినిధి:

మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా కమిటీ నిర్మాణంలో సిద్దిపేట కందికట్ల రాజు ను జిల్లా సహాయ కార్యదర్శిగా ప్రధాన కార్యదర్శి చేయబర్తి యాదగిరి, ని మాజీ జిల్లా అధ్యక్షులు మల్లిగారి యాదగిరి నీ యం యస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు సామ్రాట్ ప్రకాష్ ను యం ఆర్ పి యస్ జిల్లా అధ్యక్షులు కృష్ణ ను నూతనంగా ఎన్నుకున్నారు. జిల్లా సహాయ కార్యదర్శి కంది కట్ల రాజు మాట్లాడుతు కమిటీ సభ్యులందరికీ నా యొక్క ధన్యవాదాలు వర్గీకరణ సాధించేవరకు యం ఆర్ పి యస్, యం యస్ ఫ్ లోనే పని చేస్తానని లక్ష్యం చేరుకునే వరకు వీడనని తెలియజేస్తున ఎన్ని అంటంకాలు వచ్చినా ఎన్ని అడ్డంకులు వచ్చినా వర్గీకరణ మా లక్ష్యం కాబట్టి వర్గీకరణ జరిగేంతవరకు పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

హక్కుల పరిరక్షణకు పోరాటాలే శరణ్యం

ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల కోసం, మనుగడకోసం స్థానిక ప్రజల పోరాటాలు సాగుతున్న నేపథ్యంలో ఆందోళనకారులపై మానవ హక్కుల ఉద్యమకారులపై ప్రభుత్వాలు విరుచుకుని పడుతూనే వున్నాయి. ఇలా నిరంకుశంగా వ్యవహరించడంలో భారత ప్రభుత్వమూ తీసిపోలేదు. ప్రపంచ సంతోష సూచికలో 126వ (146 దేశాలకుగాను) స్థానంలోనూ, పత్రిక స్వేచ్ఛలో 161వ (180) స్థానంలోనూ, ప్రపంచ శాంతి సూచికలో 135వ (163) స్థానంలో, లింగ వివక్షతలో 135వ (146) స్థానంలో, ఆకలి సూచికలో 107వ (121) స్థానంలోనూ ఉన్నది.మార్కెట్‌పై ఆధిపత్యం కోసం జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలు మానవ

హక్కుల సార్వత్రిక ప్రకటన రూపకల్పనకు దారితీశాయి.

అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, శాంతి, గౌరవం, రక్షణ కోసం ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం వజ్రోత్సవం జరుపు కుంటున్నది. అయినా ప్రపంచంలో ఏదో ఒక మూల ప్రతి రోజూ ఈ హక్కుల కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి.బంగ్లాదేశ్‌లో సంవత్సర కాలంగా ప్రభుత్వ నిరంకుశత్వానికి, అప్రజాస్వామ్యానికి, పత్రికా స్వేచ్ఛను హరించడానికి, అవినీతికి, పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగాను%ొా%పారదర్శకమైన ఎన్నికల కోసం జరుగుతున్న సమ్మెలో పోరాటాలలో ముగ్గురు ఉద్యమకారులు, ఒక పోలీసు మరణించారు. ఐర్లాండ్‌లో దాదాపు దాని జనాభాలో ఒక శాతానికి సమానంగా తరలివచ్చిన శరణార్థులను బహిష్కరించడం గురించి, స్థానిక ప్రజలకు నివాసాల ఏర్పాటు గురించి ఏడాదిగా ఆందోళనలు జరుగుతున్నాయి. మరోపక్క ఆ శరణార్థుల ఆశ్రయాల కోసం కూడా ఆందోళనలు జరుగుతున్నాయి.గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానవీయ దాడులకు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా అనేక చోట్ల నిరసన ప్రదర్శనలు జరిగాయి. స్వయంగా ఇజ్రాయిల్ ప్రజలే యుద్ధాన్ని ఆపాలి అంటూ తమ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పాలస్తీనా ప్రజలకు మద్దతు తెలిపారు. నెతన్యాహు ప్రభుత్వం ఈ ఆందోళనలు చేస్తున్న మహమ్మద్ బరాక్ లాంటి ఉద్యమకారులను అక్రమంగా నిర్బంధించింది. యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న పత్రికలను రద్దు చేసింది.ఇలా ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల కోసం, మనుగడ కోసం స్థానిక ప్రజల పోరాటాలు సాగుతున్న నేపథ్యంలో ఆందోళనకారులపై మానవ హక్కుల ఉద్యమకారులపై ప్రభుత్వాలు విరుచుకుని పడుతూనే వున్నాయి. ఇలా నిరంకుశంగా వ్యవహరించడంలో భారత ప్రభుత్వమూ తీసిపోలేదు. ప్రపంచ సంతోష సూచికలో 126వ (146 దేశాలకుగాను) స్థానంలోనూ, పత్రిక స్వేచ్ఛలో 161వ (180) స్థానంలోనూ, ప్రపంచ శాంతి సూచికలో 135వ (163) స్థానంలో, లింగ వివక్షతలో 135వ (146) స్థానంలో, ఆకలి సూచికలో 107వ (121) స్థానంలోనూ ఉన్నది.స్వీడన్‌కు చెందిన వీ-డెమ్ సంస్థ సర్వే భారతదేశాన్ని ఎన్నికల నిరంకుశత్వం గల రాజ్యంగా వర్గీకరించింది. ఎందుకంటే ప్రజాస్వామ్యంపై అనేక కోణాల నుండి ఆంక్షలు విధించబడుతున్నాయి. కొన్ని ప్రజా సమూహాలకు వాక్ స్వాతంత్ర్యం కరువవుతున్నది. మత రాజకీయాలు, కుల రాజకీయాలు పెరుగుతున్నాయి. భిన్నాభిప్రాయంపై దాడులు జరుగుతున్నాయి.జాతీయ హింస వ్యతిరేక ప్రచార సంస్థ (ఎన్‌సిఎటి) 2020 జూన్ 29లో ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం 2019లో రోజుకు ఐదుగురు చొప్పున 1731 పోలీస్ కస్టడీ మరణాలు సంభవించాయి. వీరంతా దుర్బలమైన వారు, దళితులు, ముస్లింలు మరియు ఆదివాసీలు. సిఎఎ, ఎన్ఆర్‌సి కి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమ సందర్భంలో 2020లో జాతీయ క్రైమ్ రిపోర్ట్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) ప్రకారం మతపరమైన అల్లర్లలో 62 మంది చనిపోయారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులపై ఉప చట్టంతో దేశద్రోహం కేసులు పెట్టడం, వారి నివాస ప్రాంతాలను, దుకాణాలను, ఆస్థులను బుల్డోజర్లతో ధ్వంసం చేయడం చూశాం. 2023 మే 3న మణిపూర్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘర్షణల్లో 175 మంది మరణించారు. 118 మంది గాయపడ్డారు. ఈ మారణకాండలో మైనారిటీ జాతికి చెందిన మహిళలను నగంగా ఊరేగించి, బలాత్కరించి, హత్యచేశారు. 2002లో గుజరాత్‌లో జరిగిన అల్లర్లలో అధికారిక లెక్కల ప్రకారం 1044 మంది (790 మంది ముస్లింలు, 254 మంది హిందువులు) చనిపోయారు. ఈ మారణకాండలో మానవ హక్కులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించినందుకుగాను తీస్తా సెతల్వాద్ కేసులు, నిర్బంధాలు ఎదుర్కొంటు న్నారు. గిరిజనుల రక్షణ, సంక్షేమం, అభివృద్ధి కోసం గళమెత్తిన స్టాన్‌స్వామినీ అక్రమ కేసులతో ప్రభుత్వం నిర్బంధించి జైల్లోనే ఆయన మరణానికి కారణమైంది. కులాంతర వివాహాలను ప్రోత్సహించిన ఉద్యమకారుడు గోవింద్ పన్సారే, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం చేసిన నరేంద్ర దభోల్కర్, కుల వ్యవస్థను ధిక్కరించిన గౌరీ లంకేష్‌లు నిర్దాక్షిణ్యంగా కాల్చబడ్డారు. హత్రాస్ కేసులో నిజానిజాలు బయటకు తేవడానికి ప్రయత్నించిన పాత్రికే యుడు సిద్ధిఖ్ కప్పన్‌పై యు.పి ప్రభుత్వం రాజద్రోహం కేసు పెట్టడం తో రెండేళ్ల జైలు శిక్ష అనుభవించాల్సి వచ్చింది. డిజిటల్ మీడియా సంస్థ న్యూస్‌క్లిక్ పై దాడి, దాని వ్యవస్థాపక సంపాదకులు ప్రబీర్ పురకాయస్థ అరెస్టు, ఇలా అనేక నిర్బంధాల ఉదాహరణలు చూడవచ్చు.ఈ విధంగా భారతదేశంలోనే కాదు.

రోజూ ఉడకబెట్టిన గుడ్లు తింటే బరువు తగ్గుతారా?

నేటికాలంలో ఎక్కువమంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. అయితే బరువు తగ్గేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. ముఖ్యంగా తీసుకునే ఆహారం చాలా తక్కువ మోతాదులో తీసుకుంటారు. దీంతో అధిక బరువు తగ్గడం అటుంచి పలు అనారోగ్యాలకు గురవుతున్నారు. అలా కాకుండా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, రోజూ ఉడకబెట్టిన గుడ్లు తింటే మంచిదని వైద్యులు చెబుతున్నారు.

ఆకుకూరలతోపాటు, గ్రుడ్లు రోజూ తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది.

ఉదయం టిఫిన్‌కు బదులు.. ఉడకబెట్టిన రెండు కోడిగుడ్లు, పాలు తీసుకుంటే మంచిది

ఉదయంపూట లిమిట్‌గా కాఫీ, టీ పానీయాలు తీసుకుని, నానబెట్టిన తృణధాన్యాలతోపాటు, గుడ్డు తీసుకున్నా.. త్వరగా బరువు తగ్గుతారు.

గుడ్డు తింటే పొట్ట నిండిన భావన కలుగుతుంది. దీంతో తీసుకునే ఆహారాన్ని మితంగా తీసుకుంటారు. దీనివల్ల బరువు తగ్గే అవకాశముంది అని వైద్యులు చెబుతున్నారు.

డయాబెటిక్స్ ఏ బియ్యాన్ని తింటే మంచిది?

ఇంటర్నెట్‌డెస్క్ :

నేటికాలంలో షుగర్‌తో బాధపడేవారి సంఖ్య ఎక్కువవుతోంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు తీసుకునే ఆహారాన్ని ఆచితూచి తినాలి. లేకపోతే షుగర్ స్థాయిలు పెరిగే ప్రమాదముంది. రైస్ ఎక్కువగా తీసుకునేవారు.. షుగర్ ఉందని తెలిసిన తర్వాత.. దాన్ని తీసుకోవడానికి భయపడిపోతారు. రైస్‌లో అత్యధికంగా కార్బొహైడ్రేట్స్ ఉంటాయి. ఇవి శరీరంలోని ఇన్సులిన్ స్థాయిల్ని పెంచుతాయి. దీంతో చాలా మంది రైస్ తీసుకోవడానికి ఇష్టపడరు. అయితే రైస్ తీసుకుంటే..చక్కెర స్థాయిలు పెరుగుతాయి అనే ఆలోచనను నుంచి బయటపడి సమతుల్య ఆహారం తీసుకుంటే ఎటువంటి సమస్యలు ఉండవని వైద్యులు చెబుతున్నారు. డయాబెటిక్స్ తినే ఆహారంలో ఏ బియ్యాన్ని ఎంచుకుని తింటే మంచిదో వైద్యులు సలహా ఇస్తున్నారు.

బ్రౌన్ రైస్

మధుమేహవ్యాధిగ్రస్తులు వైట్ రైస్ కన్నా.. బ్రౌన్ రైస్ తింటే మంచిదని వైద్యులు సలహా ఇస్తున్నారు. బ్రౌన్ రైస్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ (జిఐ) ఉంటుంది. ఇది చక్కెరను రక్తప్రవాహంలోకి నెమ్మదిగా విడుదల చేస్తుంది.

బాస్మతి రైస్

బాస్మతి రైస్ తీసుకున్నా ఆరోగ్యానికి మంచిది. వైట్ రైస్ కంటే.. బాస్మతిరైస్‌లో తక్కువ జిఐ ఉంటుంది.

మిక్స్ గ్రెయిన్ రైస్

వేతనాల పెంపులో స్తబ్దత..!

ద్రవ్యోల్బణం..పెరుగుతోన్న అప్పుల భారం పడిపోతున్న పొదుపు ఆందోళనలో ఉద్యోగ, కార్మికులు

న్యూఢిల్లీ :

వేతనాల్లో పెద్ద పెంపు లేకపోవడంతో అధిక ధరలతో ప్రజల బ్రతుకుదెరువు భారం అవుతోంది. హెచ్చు ద్రవ్యోల్బణంతో పొదుపు పడిపోవడంతో భవిష్యత్తుపై ఉద్యోగ, కార్మికుల్లో ఆందోళనలు పెరుగుతున్నాయి. ఎకనామిక్స్ టైమ్స్ కథనం ప్రకారం.. రెండు విభిన్న పరిశ్రమలకు చెందిన స్నేహ, సురభిలు ఒకే రకమైన అధిక ధరల సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒకరేమో తయారీ రంగంలో పనిచేస్తుండగా, మరోకరేమో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నారు. ఒకరేమో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడంతో రుణాలు తీసుకుంటున్నారు. మరొకరేమో విచక్షణారహితంగా చేస్తున్న ఖర్చు కారణంగా అప్పుల పాలవుతున్నారు. 36 ఏళ్ల స్నేహ ఆటోమేషన్ సంస్థలో మార్కెటింగ్ డివిజన్‌లో పనిచేస్తున్నారు. 2022 ఆగస్టులో ముంబయి నుండి పూణేకు వచ్చారు. పెద్ద ఫ్లాట్‌లో జీవించాలన్నది ఆమె కల అయినప్పటికీ.. అద్దె విషయమై ఎక్కువ ఖర్చు పెట్టడానికి ఇష్టపడడం లేదు. స్నేహ ఇంటి నుండే పనిచేస్తున్నారు. ముంబయిలో జీవన వ్యయం చాలా ఎక్కువగా ఉన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుని మరింత ఎక్కువగా ఆదా చేయాలని ఆమె భావిస్తున్నారు. అయితే.. తన ఖర్చులు పెరుగుతునే ఉన్నాయి. ఆమె ఆదాయం అలాగే ఎదుగుదల లేకుండా స్తంభించిపోయింది. "ఆహారం నుండి రోజువారీ సరుకుల వరకు ప్రతీదీ భారం అవుతోంది. జనవరిలో 9శాతం వేతను పెంపును మా కంపెనీ ప్రకటించింది. ఇది ఆరు నెలల తర్వాత అమల్లోకి వచ్చినప్పటికీ.. పెరుగుతున్న ధరలకు సద్దుబాటు చేస్తే.. ఆ వేతన పెంపు అనేది ఎలాంటి తేడా లేకుండా పోయింది." అని స్నేహ పేర్కొన్నారు. రిటైల్ రుణాల ప్రమాద ఘంటికలుగడిచిన 202223 ఆర్థిక సంవత్సరంలో దేశంలో కుటుంబాల నికర ఆర్థిక పొదుపు మొత్తాలు గత ఐదు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా జిడిపిలో 5.1శాతానికి పడిపోయింది. మరోవైపు రిటైల్ రుణాలు చాలా తీవ్రంగా పెరిగాయి. బ్యాంకుల, ఎన్‌బిఎఫ్‌సిల రిటైల్ రుణాలు గత ఆరేళ్ళలో దాదాపు మూడు రెట్లు ఎగిసి 2023 మార్చి చివరి నాటికి రూ.51.7లక్షల కోట్లకు చేరాయి. ఇది మొత్తం బ్యాంకు రుణాల్లో 30శాతంగా ఉండటం ఆందోళనకర అంశం. 2018 నుంచి 73% పెరిగిన వ్యయాలు20182023 మధ్య నిఫ్టీ 500 కంపెనీలు ప్రకటించిన వేతన పెంపునకు.. ఎగిసిన ద్రవ్యోల్బణానికి సంబంధం లేకుండా ఉంది. ముఖ్యంగా తయారీ రంగంలోని కంపెనీల్లో వేతన వ్యయాలు తగ్గాయి. కాగా.. ఐటి కంపెనీల్లో మాత్రం కొంత మెరుగ్గా ఉన్నాయి. 2018 ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పటి వరకు ద్రవ్యోల్బణం 3.6శాతం నుండి 6.7శాతానికి పెరిగి.. దాదాపు రెట్టింపు అయ్యింది. అదే సమయంలో నిఫ్టీలోని 500 కంపెనీల ఉద్యోగుల వ్యయాలు మాత్రం 73శాతం పెరిగాయి. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు, ఆయా కుటుంబాలకు మంచిది కాదు. మరోవైపు అమెరికా గణంకాలను పరిశీలిస్తే ఆ దేశంలో ద్రవ్యోల్బణం 3.2 శాతం పెరిగితే.. వేతనాల్లో 5.2 శాతం పెరుగుదల ఉంది. నువామా వెల్త్ ప్రకారం.. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన సెప్టెంబరు త్రైమాసికంలో బిఎస్‌ఇ 500 కంపెనీల వేతన వ్యయాలు 11 శాతం మందగించాయి. ఇది దశాబ్ద కాలంలోనే చాలా కనిష్టస్థాయి. 80 శాతం కొనుగోళ్లు ఇఎంఐల్లోనే.."నా కంపెనీ జనవరిలో 9% పెంపును ప్రకటించింది కానీ జీతంలో అసలు పెరుగుదల ఆరు నెలల తర్వాత వచ్చింది. వాస్తవ ధరల పెంపునకు ఇది ఎటూ సరిపోదు." అని సురభి పేర్కొన్నారు. ప్రయివేటు రంగ సంస్థలు వేతనాల్లో ఒక్క అంకె శాతం పెంపును ప్రకటిస్తున్నాయి. ఇది వినిమయాన్ని దెబ్బతీస్తుంది. 2022 ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ ఏకంగా 7.8 శాతం ఎగిసింది. ఆర్‌బిఐ గణంకాల ప్రకారం.. గడిచిన నవంబర్‌లో గృహోపకరణాల కొనుగోళ్లలో 80 శాతం కూడా నెలవారి వాయిదా (ఇఎంఐ) పద్దతుల్లోనే జరిగాయి. అవసరాలను తీర్చుకోవడానికి మరో ఆప్షన్ లేక గడిచిన రెండేళ్లుగా తన క్రెడిట్ కార్డుపై కొనుగోళ్లు పెరిగాయని.. వాటిని వాయిదా పద్దతుల్లోకి మార్చుకుంటున్నానని స్నేహ పేర్కొన్నారు. ఇటీవల రూ.50వేల లోపు రుణాల జారీని నిలిపివేస్తూ ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక పేటియం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తక్కువ స్థాయి రుణాల కోసం ఆశ్రయిస్తున్న వారూ తిరిగి చెల్లించే పరిస్థితి లేదని తెలుస్తోంది. అప్పులు, హెచ్చు ధరలు ప్రజల పొదుపు, కొనుగోలు శక్తిని హరించివేయడంతో ఆ ప్రభావం వినిమయాన్ని దెబ్బతీస్తుంది.. దీంతో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలహీనపడుతు ఒదనేది సుస్పష్టం.

అమ్మకానికి అనిల్ అంబానీ ఆస్తులు ఎన్‌సిఎల్‌టి గ్రీన్ సిగ్నల్

RELIANCE
Anil D Ambani

న్యూఢిల్లీ :

అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్)కు చెందిన పలు రియల్ ఎస్టేట్ ఆస్తులను విక్రయించేందుకు ముంబై ఎన్‌సిఎల్‌టి ట్రిబ్యునల్ ఆమోదం తెలిపింది. ఆర్‌కామ్ పలు రుణదాతల నుంచి భారీగా అప్పులు తీసుకుని చెల్లించడంలో విఫలం అయ్యింది. దాంతో ఆ సంస్థ దివాళా పిటిషన్ దాఖలు చేయడంతో ఎన్‌సిఎల్‌టి తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్‌కామ్‌కి చెందిన రిజల్యూషన్ ప్రొఫెషనల్ కంపెనీకి చెందిన కొన్ని అపరిమిత ఆస్తుల విక్రయాన్ని చేపట్టేందుకు అనుమతి లభించింది. ఈ ట్రిబ్యునల్ ఆమోదం కోసం రిజల్యూషన్ ప్లాన్‌ను సమర్పించిన తర్వాత సిఐఆర్‌ఎఫ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 29 ప్రకారం దరఖాస్తుదారు కార్పొరేట్ రుణగ్రహీత ఆస్తులను విక్రయించవచ్చని ఈ ట్రిబ్యునల్ స్పష్టం చేస్తుంది.వాస్తవానికి 2016లో ముఖేష్ అంబానీ రిలయన్స్ జియో ప్రారంభించిన తర్వాత టెలికం రంగంలో తీవ్ర పోటీతత్వం పెరిగి అనిల్ అంబానీ సంస్థ పరిస్థితి చాలా దిగజారింది. ఆర్‌కామ్ భారీ నష్టాల్లోకి జారుకుంది. ఆ తర్వాత తన బ్యాంక్ రుణాలను చెల్లించటంలో విఫలం అయి చివరికి దివాలా ప్రక్రియలోకి వెళ్లిపోయింది. ఆర్‌కామ్ చెన్నరు హెడ్ ఆఫీసు, అంబత్తూర్‌లో సుమారు 3.44 ఎకరాల స్థలం, పూణెలోని 871.1 చదరపు మీటర్ల స్థలం, భువనేశ్వర్‌లోని బేస్డ్ ఆఫీసు స్పేస్, క్యాంపియన్ ప్రాపర్టీస్ షేర్లలో పెట్టుబడి, రిలయన్స్ రియాల్టీ షేర్లలో పెట్టుబడులను విక్రయానికి ఎన్‌సిఎల్‌టి ఆమోదం తెలిపింది.

కేర్ హెల్త్ ఇన్సూరెన్స్, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ జట్టు

న్యూఢిల్లీ : చిన్న ఫైనాన్స్ బ్యాంక్‌లలో ఒకటైన ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, దేశంలోని ప్రముఖ స్పెషలైజ్డ్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థలలో ఒకటైన కేర్ హెల్త్ ఇన్సూరెన్స్‌తో కార్పొరేట్ ఏజెన్సీ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఈ ఒప్పందంలో ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కంట్రీ హెడ్ మురళీ వైద్యనాథన్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ హెచ్‌ఆర్ అండ్ రిస్క్ హెడ్ చౌదరి చంద్రకాంత మిశ్రా పాల్గన్నారని తెలిపింది. దీంతో తమ వినియోగదారులకు వినూత్నమైన ఆరోగ్య బీమా పరిష్కారాలను అందించనున్నట్లు పేర్కొంది.

equitas
care HEALTH INSURANCE
It is a proud moment for all as Equitas Small Finance Bank and Care Health Insurance partner to scale new heights of success together.

నౌకా విజయాలు .. విన్యాసాలు ..

కాగితపు పడవలను వర్షపునీటిలో వదిలి, అవి ఎంతదూరం వెళతాయోనని వాటినే అనుసరించిన అనుభవం చాలామందికి ఉండే ఉంటుంది. డాబాపై చేరిన వాననీటిలో రంగురంగుల కాగితపు పడవలను వదిలి ఇతర పిల్లలతో పోటీపడే పిల్లలు.. చేతితో చేసిన చిన్న పడవలకే సంబరపడిపోతుంటారు. అదే పెద్దపెద్ద నౌకలను చూస్తే ఎలా ఉంటుంది..! అవి ఎంత పరిమాణంలో ఉంటాయి..! నౌకలు సముద్రంపైనే కాదు నీటిలోపల కూడా పయనిస్తాయా..! నేవీ డే సందర్భంగా ఆ విశేషాలు మీ కోసం..!ఆ చల్లని సముద్ర గర్భంలో దాగిన బడబానలమెంతో తెలియాలంటే నౌకలే సాక్ష్యం. పెద్ద మొత్తంలో సరుకులను ఒక దేశం నుంచి మరొక దేశానికి తరలించేందుకు సముద్ర రవాణాలో నౌకలదే కీలకపాత్ర. ద్వీపకల్ప భారత భూభాగానికి తీరప్రాంతం భద్రత ఎంతో ప్రధానమైనది. ఈ సాగర జలాలగుండా శత్రుసైన్యాలను, ఉగ్రవాద చొరబాటుదారులను అడ్డుకునేందుకు రక్షణవ్యవస్థకు ముఖ్య సాధనాలు కూడా నౌకలే. మనదేశ రక్షణశాఖ అమ్ములపొదిలో ప్రస్తుతం 159 నౌకలున్నాయి. సాగర జలాల్లో అన్వేషణ, సహాయక చర్యల బాధ్యతల్ని నావికాదళం వీటి ద్వారా నిర్వహిస్తాయి. చేపలు పట్టడం, స్మగ్లింగ్, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను నిరోధిస్తుంది.

నౌకా విజయాలు.. విన్యాసాలు..

వరదలు, తుపానులు వంటి ప్రకృతి విపత్తులకు సంబంధించిన మానవతా సహాయ కార్యకలాపాలను చేపడుతుంది. ప్రమాదాల బారిన పడినప్పుడు పడవల నుంచి మత్స్యకారులను, సిబ్బందిని కాపాడటానికి నౌకలను వినియోగిస్తుంటారు.

సొర చేపల్లా..

నీటి లోపల సంచరిస్తూ శత్రువుల కదలికలను పసిగట్టే నావలను జలాంతర్గాములు అంటారు. ఈ నావలు డీజిల్, ఎలక్ట్రిక్ ఇంధనాలతో పనిచేస్తాయి. డీజిల్ జలాంతర్గాములు విద్యుత్తు తయారీకి అవసరమైన ఆక్సిజన్ కోసం సొరచేపల్లా తరచూ నీటిపైకి వస్తుంటాయి. ఆకారంలోనూ ఇవి సొరచేపల్లా కనిపిస్తాయి. వీటిలో దాదాపు 40 నుంచి 50 మంది రక్షణ సిబ్బంది ఉంటారు. వారికి అవసరమయ్యే ఆహారం, నీరు, ఆక్సిజన్ వంటివి ముందుగానే సిద్ధపరుచుకుంటారు.

మన జలాంతర్గాములు..

మనదేశంలో ప్రస్తుతం 16 జలాంతర్గాములు ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 500 సబ్‌మెరైన్స్ సాగరగర్భంలో గస్తీ కాస్తున్నాయి. భారత నావికాదళానికి చెందిన మొదటి నాలుగు జలాంతర్గాములు ఐఎన్ఎస్ కల్వరి (ఎస్23), ఐఎన్ఎస్ ఖండేరీ (ఎస్22), ఐఎన్ఎస్ కరంజ్ (ఎస్21), ఐఎన్ఎస్ కుర్సుర (ఎస్20) విశాఖపట్నంలో ఉన్నాయి. బంగాళాఖాతం దిగువన.. తీరానికి దగ్గరగా రెండు జలాంతర్గామి శిథిలాలు ఉన్న ఏకైక తీరం విశాఖపట్నం. మొదటిది జపాన్‌కు చెందిన ఆర్ఓ 110 జలాంతర్గామి. దీనిని రెండో ప్రపంచ యుద్ధ సమయంలో విశాఖపట్నం హార్బర్‌కు కొన్ని నాటికల్ మైళ్ల దూరంలో బ్రిటీష్ రాయల్ నేవీ ముంచేసింది. రెండోది పాకిస్తాన్‌కు చెందిన పిఎన్ఎస్ ఘాజీ జలాంతర్గామి. భారత ఐఎన్ఎస్ రాజ్‌పుత్ నావికాదళం 1971 డిసెంబర్ 4న అదే తీరంలో పాక్ ఘాజీని ముంచి వేసింది. భారత్–పాకిస్తాన్ యుద్ధ విజయానికి గుర్తుగా ప్రతి యేటా డిసెంబర్ 4వ తేదీన నావికాదళ దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

నౌకా విజయాలు

తొలి సబ్‌మెరైన్..

భారత నావికాదళంలో సబ్‌మెరైన్‌ల అవసరం ఉందని 1959లో ప్రతిపాదించారు. 1961లో తొలిసారిగా (యుఎస్ఎస్ఆర్) రష్యా సబ్‌మెరైన్ స్థావరంలో భారత సిబ్బంది శిక్షణ పొందారు. భారత తొలి ఐఎన్ఎస్ కల్వరి జలాంతర్గామి కమాండింగ్ ఆఫీసర్ కె.ఎస్.సుబ్రమణియన్. మనదేశ జలాంతర్గాములు రష్యా, జర్మనీ, ఫ్రాన్స్ దేశాల్లో తయారుచేసినవి. ప్రస్తుతం స్వదేశీ తయారీలో అత్యాధునిక సాంకేతిక నౌకలతో పాటు అణు జలాంతర్గాములు రూపొందుతున్నాయి. హిందూ మహాసముద్రంలో భారత్ తిరుగులేని శక్తిగా నిలవాలంటే అత్యాధునిక నౌకలు అవసరమని 1999లోనే భారత ప్రభుత్వం గ్రహించింది. నౌకాదళానికి 2030 నాటికి 24 సరికొత్త జలాంతర్గాములను అందించాలని ప్రణాళిక చేసింది. దీనిలో భాగంగా విదేశీ తయారీదారులతో కలిసి ఒక్కో ప్రాజెక్టులో ఆరు చొప్పున ఉత్పత్తి చేసేలా పి–75, పి–75ఐ ప్రాజెక్టులకు గ్రీన్‌సిగల్ ఇచ్చింది.

నయనానందం నావికా విన్యాసం..

విశాఖ తీరంలో 'రాష్ట్రపతి యుద్ధనౌకల సమీక్ష' లో భాగంగా ప్రదర్శనలు అబ్బురపరిచాయి. యుద్ధనౌక చుట్టూ హాక్ యుద్ధ విమానాలు వాయువేగంతో వృత్తాకారంలో తిరగటం, 90 డిగ్రీలకు పైగా వంగి చక్కర్లు కొట్టడం, తెరచాపలతో పడవల పరేడ్ ఆఫ్ సెయిల్స్, పీఎఫ్ఆర్ యుద్ధనౌకలు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మిలాన్ 2024 తూర్పు నావికాదళ స్థావరమైన విశాఖపట్నంలో వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో నిర్వహించనున్నారు. గత ఏడాది మిలాన్‌లో 39 దేశాల నావికాదళాలు పాల్గొన్నాయి, విమానాలు విన్యాసాలు చేసాయి. సముద్రశక్తి–2023 పేరుతో భారత్, ఇండోనేషియా ద్వైపాక్షిక విన్యాసాలు మే నెలలో ఇండోనేషి యాలోని బాటమ్ తీరంలో ఘనంగా నిర్వహించారు.

మ్యూజియం..

విశాఖపట్నంలోని ఆర్కే బీచ్‌లో ఉన్న ఐఎన్ఎస్ కుర్సురా సబ్‌మెరైన్‌ను ప్రజల సందర్శనార్థం మ్యూజియంలా మార్చారు. సోవియట్ యూనియన్ కాలంలో తయారుచేసిన ఈ సబ్‌మెరైన్‌ను 1969 డిసెంబర్ 18న భారత నావికాదళంలోకి ప్రవేశపెట్టారు. ఇది 91.3 మీటర్ల పొడవు, ఎనిమిది మీటర్ల వెడల్పులో ఉంటుంది. 1945 టన్నుల బరువున్న కుర్సురా 15.5 నాటికల్ మైళ్ల వేగంతో 280 మీటర్ల లోతు వరకు వెళ్లగలదు. దీనిలో ఎనిమిది మంది అధికారులు, 69 మంది నావిదళం ఉండేవారు. 33 సంంత్సరాల పాటు సేవలందించిన ఈ యుద్ధ నౌకతో ప్రస్తుతం టూరిజానికీ ప్రాముఖ్యత సంతరించుకుంది. ఇలాంటి ప్రదర్శనలు దేశ వారసత్వాన్ని భవిష్యత్తరాలకు అందించేందుకు ఉపయోగపడతాయి. అంతేకాదు భావి తరాలు త్రివిధ దళాల్లో చేరేందుకు ఓ ప్రేరణ కలిగిస్తాయి.

నౌకా విజయాలు మహిళలతోనౌ!

సహజంగా నావికాదళంలో పురుషులే ఉండటం చూశాం ఇప్పటి వరకూ. కానీ పూర్తిగా మహిళా సిబ్బందే ఓ నౌకా యాత్రను చేపట్టిన విషయం తెలుసా..! ముంబయికి చెందిన జవహర్‌లాల్ నెహ్రూ పోర్టు ట్రస్టులోని లిక్విడ్ బెర్త్ జెట్టీ నుంచి 'స్వర్ణకృష్ణ' అనే నౌకను మహిళా నావికా సిబ్బంది నిర్వహిస్తున్నారు. ప్రపంచ నౌకాయాన చరిత్రలో మహిళలే సారథ్యం వహించడం ఇదే తొలిసారి. 'స్వర్ణకృష్ణ' పెట్రో ఉత్పత్తులను రవాణా చేసే ట్యాంకర్ నౌక. 2010లో దీన్ని నిర్మించారు. ఇది గంటకు 20 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. 73 వేల టన్నుల బరువును మోసుకెళ్ళే సామర్థ్యం ఉంది.

లోపల ఎలా ఉంటుందంటే..!

తొమ్మిది, పది అంతస్తులతో ఉండే భారీ నౌకల లోపలి భాగం అత్యాధునిక నగరాన్ని తలపిస్తుంది. అద్దాల మేడల్లో రకరకాల షాపింగ్‌మాల్స్, ఆట స్థలాలు, థియేటర్లు, స్టార్‌హోటళ్లు, సంగీత కచేరీలు, స్విమ్మింగ్ పూల్స్, పార్కులు, లిఫ్ట్ సౌకర్యాల వంటి ఆధునిక హంగులతో ఎంతో సువిశాలంగా ఉంటుంది. సబ్‌మెరైన్ లోపలి భాగం కూడా మనం మామూలుగా నడవడానికి వీలుగా ఉంటుంది. అంతేకాదు.. స్లీపర్ బెడ్స్, క్యాబిన్స్, టార్పిడోలు, వంటగది, రేడియో మెసేజింగ్ రూమ్ వంటి సౌకర్యాలు కూడా ఉంటాయి.

నౌకా విజయాలు

భారత్ నౌకాదళంలో చురుగ్గా సేవలు అందిస్తున్న ఐఎన్ఎస్ కిర్పాన్‌ను కేంద్ర ప్రభుత్వం వియత్నాంకు కానుకగా ఇచ్చింది. విదేశాలకు నౌకను కానుకగా ఇవ్వటం ఇదే తొలిసారి. 1991 జనవరి 12న దీనిని నావికాదళంలోకి ప్రవేశపెట్టారు. 25 నాట్స్ వేగంతో ప్రయాణించగలదు.పీఎన్ఎస్ ఘాజీ జలాంతర్గామిని సాగర గర్భంలోనే విడిచిపెట్టేశారు. ప్రస్తుతం ఈ స్పాట్‌ను పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. అయితే 30 మీటర్ల లోతుకు వెళ్లాలంటే సర్టిఫైడ్ సందర్శకులకు మాత్రమే అనుమతి ఇవ్వాలని నిర్ణయించారు. ఘాజీని ధ్వంసం చేసిన ఐఎన్ఎస్ రాజ్‌పుత్ కమాండర్ ఇందర్‌సింగ్ 2023 అక్టోబర్‌లో మరణించారు. 2017 లోనే రాణా కథానాయకుడిగా 'ఘాజీ' పేరుతో చిత్రాన్ని తెరకెక్కించారు. యుద్ధ సమయంలో నావికాదళం చేసిన కృషికి ఈ చిత్రం అద్దం పడుతోంది.

అందరికీ ఆరోగ్యం.. చర్యలకు ఇదే సమయం..

డాక్టర్ దేశం పి.ఆర్.
ఎంబిబిఎస్, ఎండి,
ప్రజారోగ్య నిపుణులు.

డాక్టర్ దేశం పి.ఆర్.
ఎంబిబిఎస్, ఎండి,
ప్రజారోగ్య నిపుణులు.

మార్క్స్ చెప్పినట్టు మనిషి ఒక సంపూర్ణమైన మానవుడిగా ఎదగాలంటే కేవలం బతికుంటే సరిపోదు, బతికున్న కాలం అంతా ఆరోగ్యంగా జీవించాలి. కానీ ఈ ఆరోగ్యానికి అవసరమయ్యే పరిస్థితులు మాత్రం ప్రతీ మనిషికి కల్పించబడట్లేదు. పిండంగా తల్లి గర్భంలో ఉన్న దశ నుండి తాను మరణించే వరకూ రకరకాల ఆరోగ్య సమస్యలు మనిషిని వెంటాడుతుంటాయి. పుట్టిన ప్రాంతం, లింగం, కుటుంబం, కులం బట్టి, అన్నింటికి మించి వర్గం బట్టి తన ఆయుష్షు నిర్ణయించబడుతుంది. జపాన్‌లో పుట్టిన మనిషికి సగటు ఆయుష్షు 85 సంవత్సరాలు ఉంటే, ఆఫ్రికాలో పుట్టిన మనిషికి 65 ఏళ్లు మాత్రమే ఉంటుంది. దేశాల/ రాష్ట్రాల/ ప్రాంతాల అభివృద్ధిని బట్టి మన ఆయుష్షు, పట్టణంలో ఉన్నామా, పల్లెలో ఉన్నామా అనే దానిని బట్టి మన ఆయుష్షు.. గుండె, మెదడు వంటి అవయవాలు మొరాయించినపుడు.. మనం చేరే ఆసుపత్రి (ప్రభుత్వ లేదా ప్రయివేటు) ని బట్టి మన ఆయుష్షు.. మన శేష జీవితం.. నిర్ణయించబడు తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా యుహెచ్‌సి కవరేజ్ సూచిక 2000 సంవత్సరం నుండి 2021కి 45 నుండి 68కి పెరిగింది. 2015 వరకు బాగానే (65 వరకు) పెరిగినా, ఆ తర్వాత జరిగిన అభివద్ధి చాలా తక్కువ. ఈ నెల 12 'యూనివర్శల్ హెల్త్ కవరేజ్ డే' సందర్భంగా ప్రత్యేక కథనం..

చాలా సార్లు మన ఇళ్లల్లోగాని, మన చుట్టాలు, చుట్టుపక్కలవారు గానీ ఎదుర్కొనే ఒక సందర్భం చూద్దాము %--% ఇంట్లో ఎవరికైనా తీవ్రమైన ఆరోగ్య సమస్య (ఆస్తమా/ న్యూమోనియా/ గుండె జబ్బు/ పక్షవాతం/ ఇతర దీర్ఘకాలిక జబ్బులు) వస్తే వారి కోసం అయ్యే వైద్య ఖర్చులు ఎలా ఉంటాయంటే.. ఆ దెబ్బతో వారు దారిద్ర్యరేఖకు దిగువన పడిపోతారు. వారి ఆస్తులను అమ్మేసుకోవాల్సిన పరిస్థితులు. పిల్లల చదువుల కోసం, పెళ్లిళ్ల కోసం దాచిన డబ్బులు, వృద్ధాప్యం కోసం వారు చేసుకున్న పొదుపులన్నీ బయటకి తీసి.. వైద్యానికి ఉపయోగించాల్సిన పరిస్థితుల్లో చిక్కుకుంటారు. ఇలాంటి ఆర్థిక కష్టాల వల్ల దిగువ మధ్యతరగతిలో ఉండే కుటుంబాలు పేద / నిరుపేద కుటుంబాలుగా మారతాయి. ప్రజలను ఇలాంటి పరిస్థితుల్లోకి జారకుండా కాపాడటమే ఈ యుహెచ్‌సి (యూనివర్శల్ హెల్త్ కవరేజ్) (సార్వత్రిక ఆరోగ్య అందుబాటు) లక్ష్యం.

అంటే ఏమిటి ?

ప్రతి సంవత్సరం డిసెంబర్ 12వ తారీఖున 'యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే' జరుపుకుంటాం. యుహెచ్‌సి అంటే ప్రజలందరికీ అన్ని రకాల ఆరోగ్య సేవలూ, అన్ని సమయాల్లో, అన్ని ప్రాంతాల్లో (ఎక్కడ కావాలంటే అక్కడ, ఎప్పుడు కావాలంటే అప్పుడు) ఏమాత్రం ఆర్థిక పరమైన ఇబ్బంది లేకుండా అందుబాటులోకి తేవడం. మన ఆరోగ్యాన్ని నిరంతరాయంగా పెంపొందించడం దగ్గర నుండి మనకి వచ్చే అన్ని రకాల రోగాలను దశల వారీగా నివారించేవరకు.. అత్యవసర సేవలూ, అన్ని రకాల వైద్య సేవలూ అందుబాటులోకి తేవడం.. బాగా అనారోగ్యం పాలైన వారికి పునరావాసం కల్పించడం.. ఇలాంటివన్నీ ఈ యూనివర్సల్ హెల్త్ కవరేజ్ కిందకి వస్తాయి. పైన పేర్కొన్న సేవలన్నీ ప్రజలకి అందించాలంటే దానికి తగ్గట్టుగా నైపుణ్యం ఉన్న ఆరోగ్య సిబ్బంది ఉండాలి. వారు పల్లెల్లో, పట్టణాల్లో అన్ని వర్గాల ప్రజలకి అందుబాటులో ఉండాలి. వైద్యం అందించడానికి కావాల్సిన పరికరాలు అన్నీ వారికి అందుబాటులో ఉండాలి. వారు నివసించడానికి, పని చేయడానికి ఒక మర్యాద పూర్వకమైన వ్యవస్థ ఏర్పాటు చేసుకోగలగాలి. ఈ సార్వత్రిక ఆరోగ్యం 2030 కల్లా ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలి అని.. ఆరోగ్య రంగంలో స్థిరమైన అభివృద్ధిని సాధించాలి అని.. ప్రపంచంలోని దేశాలన్నీ 2015లో లక్ష్యం ఏర్పరుచుకున్నాయి. (ఎస్‌డిజి 3.8) లింగ, వయసు, కులం, జాతి, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ అత్యుత్తమమైన ఆరోగ్యాన్ని అందించడమే సార్వత్రిక ఆరోగ్యం అందుబాటులోని ముఖ్యాంశం.

కొలమానాలు

ఈ యుహెచ్‌సిని ఎంత వరకు చేరుకున్నామో తెలుసుకోవడానికి ఒక కొలమానం కూడా ఏర్పరుచుకున్నాం. దేశంలో అందిస్తున్న రక రకాల ఆరోగ్యసేవలను బట్టి, ఆ దేశ ప్రజలు వైద్య ఆరోగ్య సంబంధిత విషయాల్లో ఎంత ఆర్థిక భారం అనుభవిస్తున్నారు అనే దాన్నిబట్టి ఆ కొలమానం 1 నుండి 100 వరకు పాయింట్ల రూపంలో ఉంటుంది.

1. మొదట పేర్కొన్న ఆరోగ్య సేవలన్నీ నాలుగు భాగాలుగా విభజించవచ్చు. ఒకటి - ప్రత్యుత్పత్తి, తల్లి %--% శిశువు, పిల్లల సంబంధితమైన సేవలు, రెండు %--% అంటువ్యాధుల ప్రాబల్యం, మూడు %--% దీర్ఘకాలిక వ్యాధులు, నాలుగు %--% ఆరోగ్య సేవలు అందరికీ అందించగలిగే సామర్థ్యం.

2. ఆర్థిక భారం విషయానికి వస్తే %--% దేశ ప్రజలు ఆరోగ్య సమస్యలపైన తమ జేబులో నుండి పెట్టాల్సి వస్తున్న ఖర్చులను బట్టి ఆ దేశ యుహెచ్‌సి కొలమానం ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా 2015 వరకు ఈ సూచిక బాగానే పెరుగుతూ వచ్చినా, 2015 నుండి 2019 వరకు కేవలం మూడు పాయింట్లు మాత్రమే పెరిగి, తర్వాత ఆగిపోయింది. ప్రస్తుతం 200 కోట్ల మంది ప్రజలు ఆరోగ్యం కోసం ఆర్థికపరమైన సమస్యలు ఎదుర్కొంటుంటే.. 100 కోట్ల మంది విపరీతమైన ఆర్థిక భారం ఎదుర్కొంటున్నారు (కటాస్ట్రోఫిక్ హెల్త్ ఎక్సపెండిచర్). ఒక్క 2019లోనే ప్రపంచ వ్యాప్తంగా 34 కోట్ల మంది ఆరోగ్యపరమైన ఖర్చుల వల్ల దారిద్ర్యరేఖ దిగువకు జారిపోయారు. 130 కోట్ల మంది పేదవాళ్ళుగా మారారు. ప్రపంచంలో ఉన్న నాలుగో వంతు జనాభాకి ఆరోగ్యపరమైన ఖర్చులు తలకు మించిన భారంగా మారాయి. సార్వత్రికమైన ఆరోగ్యం అందించ లేకపోవడానికి దేశాల మధ్యలో ఉన్న ఆర్థికపరమైన అసమానతలనే బలమైన కారణంగా చెప్పుకోవచ్చు. ఒక్కో దేశం యుహెచ్‌సి సూచికలో ముందుకు వెళ్లినట్టు కనబడినా దేశంలోని వివిధ వర్గాల ప్రజల మధ్య ఉన్న అసమానతలు, అంతరాలు.. వారికి అందే వైద్యసేవల్లో తేడాలు అలాగే ఉన్నాయి. 2021లో కోవిడ్ కాలంలో 92% దేశాల్లో అత్యవసర సేవలకు ఆటంకం కలిగింది. 2022లో 84% దేశాలు వారి ప్రజలకు అత్యవసర సేవలు అందించడంలో విఫలం అయ్యామని ఒప్పుకున్నాయి. ఒక్క 2021లోనే రెండు కోట్ల యాభై లక్షల చిన్నారులకు టీకాలు అందలేదని ఒక అంచనా. కోవిడ్‌ను జయించడానికి శాస్త్రవేత్తలు టీకాలు కనిపెడితే, అభివృద్ధి చెందని ఆఫ్రికాలాంటి దేశాల్లో కేవలం 34% మందికే టీకాలు అందాయి. మన దేశంలో 65% మందికి టీకాలు అందాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఆక్సిజన్ సిలిండర్లు, ఎమర్జెన్సీ సేవలు, వైద్యంలో ఆధునిక పరికరాల వినియోగం అన్నింటికీ ఆటంకం కలిగింది. వీటన్నింటి ప్రభావం మనం ఈ దశాబ్దంలో చూడనున్నాం.

ఎలా అందుకోవాలి ?

సార్వత్రిక ఆరోగ్యాన్ని అందుకోవాలంటే మనకున్నది ఒకే ఒక మార్గం.. అదే ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విధానాలను బలంగా అమలు చేయడం. భోర్ కమిటీ నివేదిక ఆధారంగా మనం ఏర్పాటు చేసుకున్న ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చేస్తేనే ప్రతి ఒక్కరికీ సరైన ఆరోగ్యం అందించగలిగే ఆస్కారం ఉంటుంది. తక్కువ ఖర్చుతో ప్రతి ఒక్కరికీ సంపూర్ణ మానసిక, శారీరక, సామాజిక ఆరోగ్యం అందించడానికి వీలుంటుంది. వాటిని బలోపేతం చేయగల్గితేనే ప్రతి ఒక్కరికీ వారి వారి నివాసాలకు దగ్గరగానే నాణ్యమైన వైద్య సేవలు అందించే వీలుంటుంది. ఒక అంచనా ప్రకారం కేవలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తే ప్రతి సంవత్సరం ఆరు కోట్ల మంది ప్రాణాలను కాపాడుకోవచ్చు. ప్రతి ఒక్కరి ఆయుష్షు మూడున్నర సంవత్సరాలు పెంచొచ్చు.

మనిషి అవసరాలు..

ప్రతి మనిషికి రకరకాల తీరని అవసరాలుంటాయి. ఆ అవసరాలు తాగే నీరు దగ్గర నుండి తినే ఆహారం, విద్య, నివాసం, ఉద్యోగం, వైద్యం ఏవైనా ఉండొచ్చు. అయితే వైద్య పరిభాషలో "తీరని అవసరాల" కు ఒక ప్రత్యేక అర్థం ఉంది. ఎప్పుడైతే ఒక మనిషి రక రకాల కారణాల వల్ల ఆరోగ్య సేవలను అందుకోలేకపోతాడో, ఆ కారణాలు %--% వైద్య సదుపాయాలు తమకి అందుబాటులో లేకపోవడం దగ్గర నుండి, వైద్యానికి అయ్యే ఖర్చులు పెట్టుకోవడానికి స్థోమత లేకపోవడం.. స్థోమత ఉన్నా అందుబాటులో ఉన్న వైద్యాన్ని ఆమోదించలేకపోవడం (ఆయుర్వేద, యోగా, హోమియోపతీ, యునాని, సిద్ధ వంటి స్థానిక వైద్యాలను / చిట్కా వైద్యాలను/ ఆర్.ఎం.పీ లను ఆశ్రయించడం) కూడా కారణం కావచ్చు. కారణం ఏదైనా వారి ఆరోగ్య అవసరాలు తీరడం లేదు. అంటే.. వారిని "తీరని అవసరాలున్న వర్గం" గా పరిగణించొచ్చు. ఈ పెట్టుబడిదారీ ప్రపంచంలో మనం చూసే ఒక తలక్రిందుల నియమం ఏంటంటే, ఎవరికైతే ఆరోగ్య అవసరాలు, వైద్యపరమైన అవసరాలు ఎక్కువగా ఉంటాయో, వారికే వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండవు. ఎవరికైతే ఆ అవసరం ఉండదో, వారికి వైద్య సదుపాయాలన్నీ అమర్చబడతాయి. నిరుపేద వర్గాల ప్రజలకు, దిగువ కులాల వారికి, జన సంచారం నుండి దూరంగా ఉండే గిరిజనులకు, పిల్లలకు, స్త్రీలకు, ముసలివాళ్లకూ వైద్య సదుపాయాలు ఎక్కువగా కావాల్సి ఉంటుంది.. కానీ ఈ సమాజంలో వారికే వైద్యం అందదు. అయితే ఈ తీరని అవసరాల జాబితాలో మనకి ఈ అవసరం ఉందీ అని గుర్తించకుండా వైద్యం చేయించుకోకపోవడం ఒక పార్శ్వం.. అయితే అవసరం ఉందని గుర్తించీ వైద్యం చేయించుకోలేకపోవడం మరో పార్శ్వం. రెండో కోవకి చెందినవారు వారి అవసరాలను ఖాతరు చేయరు. ఈ దుర్భర పరిస్థితి చాలా సందర్భాల్లో ప్రజల దగ్గర సరిపడా డబ్బులు లేకపోవడం వల్ల జరుగుతుంది. వైద్యం కోసం వెళ్ళడం వల్ల.. రోజు కూలీ నష్టం వారిని వైద్యం కోసం వెళ్లనీయకుండా నివారిస్తుంది. ఉదాహరణకు, ఒక మహిళ %--% తనకి చదువు / అవగాహన లేని కారణంగా.. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునే అవకాశం ఉందని తెలియకపోవడంతో అనేకసార్లు గర్భం దాల్చడం %--% ఇంకో మహిళ అవగాహన ఉన్నా, ఆర్థిక కారణాల రీత్యా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించు కోలేక పలుమార్లు గర్భం దాల్చడం జరుగుతుంది.

వ్యాధుల రెట్టింపు భారం.. పరిష్కారాలు..

మాతా శిశు సంరక్షణ అంశాన్ని పక్కన పెడితే మనుషులకి వచ్చే జబ్బులన్నింటినీ స్థూలంగా రెండు రకాలుగా విభజించొచ్చు. ఒకటి ఒకరి నుండి మరొకరికి సోకె అంటువ్యాధులు. మరొకటి ఇతరులకు సోకని దీర్ఘకాలిక వ్యాధులు. అభివృద్ధి చెందిన దేశాల్లో అయితే అంటువ్యాధుల నిర్మూలన పారిశ్రామిక విప్లవం జరిగిన కాలం నుండే తగ్గు ముఖం పట్టాయి. ప్రజల ఆయుష్షు పెరిగి, పెద్ద వయసులో వచ్చే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ, వాటి వల్లే ఎక్కువగా చనిపోతూ ఉంటారు. మన దేశం లో మాత్రం ఒకరి నుండి మరొకరికి సోకె వ్యాధులు ఇంకా పూర్తిగా తగ్గు ముఖం పట్టకుండానే దీర్ఘకాలిక వ్యాధుల శాతం పెరిగిపోతుంది. దీన్నే రెండు రకాల వ్యాధుల రెట్టింపు భారం అనొచ్చు. అయితే అంటు వ్యాధులను నివారించడానికి పెద్ద పెద్ద సంక్లిష్టమైన వ్యూహాలు అక్కర్లేదు. పరిశుభ్రమైన పరిసరాలు, అంటువ్యాధులు రాకుండా నివారించే టీకాలు, అందరికీ జబ్బుల పట్ల కనీస అవగాహన, ప్రాథమిక విద్య, ప్రాథమిక ఆరోగ్య సేవలు %--% వీటిని సరిగ్గా అమలు చేయగలిగితే అంటువ్యాధులను కట్టడి చేయగలము. దీర్ఘకాలిక వ్యాధులను నివారించడానికి మాత్రం ఒక సమగ్రమైన వ్యూహాన్ని అమలు చేయాల్సి ఉంటుంది. పైవాటన్నింటితో పాటు ప్రజల జీవనశైలిలో మార్పులు.. పండించే ఆహారంలో, తినే ఆహారంలో మార్పులు చేపట్టాల్సి ఉంటుంది. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ద్వితీయ, తృతీయ వైద్య కేంద్రాలను అనుసంధానం చేయడం వంటివి చేయాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యం చేయలేని పరిస్థితి ఉంటే పైన ఉండే ద్వితీయ/ తృతీయ ఆరోగ్య కేంద్రాలకు (ఆసుపత్రులకు) వెంటనే పంపించే రెఫరల్ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. అక్కడ అందే వైద్యం గురించి కింద ఉన్న ప్రాథమిక సెంటర్లకు తిరిగి ఫీడ్ బ్యాక్ పంపే ఏర్పాటు చేసుకోవాలి. ప్రస్తుతం మన దేశంలో అన్ని రకాల ఆరోగ్య సేవలు ప్రభుత్వ సంస్థల్లో అందుబాటులో ఉన్నా, ఇచ్చే సేవల్లో నాణ్యత లేకపోవడంతో ప్రజలకి ప్రభుత్వ ఆసుపత్రులపైన నమ్మకం సన్నగిల్లింది. అవి కేవలం పేద / నిరుపేద వర్గాలకు చెందిన ఆసుపత్రులుగా మారాయి. ప్రస్తుతం మన దేశంలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలన్నీ పై నుండి కిందకి నడిచేవేగానీ ఎక్కడా వికేంద్రీకరణ జరగలేదు. పై నుండి అమలు చేసే కార్యక్రమాలన్నీ మలేరియా, కుటుంబ నియంత్రణ కార్యక్రమాల్లా విఫలమవుతాయని తెలిసినా, కొత్త వాటిని ప్రవేశ పెట్టడం, వాటికి బడ్జెట్ కేటాయించడం జరుగుతూనే ఉంది. ప్రభుత్వాలు ఈ తరహా ఒక్కో జబ్బుకు ఒక్కో కార్యక్రమం (కంటిచూపు, టీబీ, మలేరియా, షుగర్, బీపీ, డయాలసిస్ సెంటర్లు, క్యాన్సర్ సెంటర్లు, మానసిక సెంటర్లు అని వేర్వేరు కార్యక్రమాలు) పెట్టే ఆలోచన మానుకోవాలి. సంపూర్ణ ఆరోగ్యం సాధించే దిశలో ఒక సమగ్రమైన వ్యూహం చేస్తే కొంతైనా ఉపయోగం ఉంటుంది. ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక ఉపకేంద్రాలను పునరుద్ధరించి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లుగా మార్చాలని చేస్తున్న ప్రయత్నం ప్రశంసనీయమైంది. దాన్ని అలాగే కొనసాగించి, అక్కడ వైద్య సిబ్బందిని పెంచి, ప్రాథమిక వైద్యానికి సంబంధించిన పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలి. ప్రజల ఆర్థిక భారానికి కారణమవుతున్న మందుల రేట్లను అదుపు చేసి, నాణ్యమైన మందులను అందరికీ ఉచితంగా అందుబాటులోకి తెచ్చే బాధ్యత ప్రభుత్వాలదే. వైద్యాన్ని మొత్తం ప్రయివేటు పరం చేసి, ఇన్స్యూరెన్సు, మందుల కంపెనీలకు ప్రజల ఆరోగ్యాన్ని అమ్మే కార్యక్రమాలు నిలిపేయాలి. గ్రామాల్లో సేవలు అందిస్తున్న ఆశాలకు, అంగన్వాడీ వర్కర్లకు పర్మినెంటు ఉద్యోగాలు కల్పించాలి. వారికి సరైన వైద్య శిక్షణ ఇవ్వాలి. డాక్టర్లకు, నర్సులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి, వారి సేవలను ఉపయోగించుకోవాలి. మనిషి ఆరోగ్యానికి సంబంధం ఉన్న వివిధ రంగాలను %--% విద్య, ఉపాధి, పారిశుధ్యం, నివాసం, ఆహారోత్పత్తి, వాతావరణం మొదలగు రంగాలన్నింటినీ సమగ్రంగా పునరుద్ధరించుకోవాలి. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను సరైన రీతిలో ఉపయోగించుకోవాలి. దాంతో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించే దిశగా ప్రయత్నాలు జరగాలి.

మన దేశం ఏ స్థానంలో..

దేశం యొక్క ఆరోగ్య సూచికలు, దేశ ప్రజల యొక్క ఆయుష్షు, ఆ దేశం తమ ప్రజల ఆరోగ్యానికి ఎంత జీ.డీ.పీ కేటాయిస్తుందనే అంశంపైన ఆధారపడుతుంది. అమెరికా దేశం దీనికి మినహాయింపు. అక్కడ పెరిగిపోయిన నూతన ఆర్థిక విధానాలు, వైద్య సేవలను ప్రయివేటుపరం చేసి అందరికీ ఇన్స్యూరెన్సు అమ్మే ప్రభుత్వం., మందుల కంపెనీల దొల్లతనం.. తీవ్రమైన ఆర్థిక అసమానతల వల్ల ఆరోగ్య రంగానికి అన్ని దేశాలకు కంటే ఎక్కువ %--% 16 % జీ.డీ.పీ కేటాయించినా కూడా మెరుగైన ఆరోగ్య సూచికలు అందుకోలేకపోతుంది. అభివృద్ధి చెందుతున్న, చెందిన దేశాలు ఆరోగ్యానికి తమ జీ.డీ.పీ లో కనీసం ఐదు శాతానికి తక్కువగా కేటాయించట్లేదు. మన దేశం మాత్రం గత మూడు సంవత్సరాల్లో 2021, 2022, 2023 లో 1.6 %, 2.2 %, 2.1 % మాత్రమే కేటాయించింది. సార్వత్రిక ఆరోగ్యం అందించడంలో 2000 లో 30 నుండి 2021లో 63 స్థానానికి చేరుకుంది. మనిషి యొక్క సగటు ఆయుష్షు 70 సంవత్సరాల వరకు పెరిగింది. వైద్య విద్య, బయోటెక్నాలజీ, మందులు, వ్యాక్సిన్ల తయారీలో మన దేశం ముందంజలో ఉంది. నవ జాత శిశ మరణాల సంఖ్య (వెయ్యి జననాలకు) 28కి తగ్గింది. మాతృత్వ మరణాల సంఖ్య లక్ష జననాలకు 97కి తగ్గింది. అయితే అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ సంఖ్య 2000 నుండి పది లోపే ఉంది. మహిళల్లో, పిల్లల్లో పోషకాహార లోపం, రక్త హీనత ఏమాత్రం తగ్గలేదు. పైపెచ్చు పోషక విలువలు లేని ఆహార పదార్థాలు విరివిగా తక్కువ ధరకు అందుబాటులోకి రావడం వల్ల అనారోగ్యకర ఆహారపు అలవాట్లు పెరిగిపోతున్నాయి. ప్యాకెట్స్‌లో వచ్చే బిస్కెట్లు, చిప్స్, శీతల పానీయాలు మారుమూల గ్రామాలకు కూడా చేరుకున్నాయి. ఏ గ్రామంలో ఏ చిన్నారి చేతుల్లో చూసినా బిస్కెట్లు, చాక్లెట్లు, న్యూడిల్స్ ప్యాకెట్లు, శీతల పానీయాల బాటిళ్లే కనబడుతున్నాయి.. అంతేగానీ ఎక్కడా పండ్లు తింటున్న, పాలు తాగుతున్న దాఖలాలు లేవు. పండ్లు, కూరగాయలు, పాలు వంటివన్నీ కొనే స్థోమత ఎగువ తరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజలకే ఉంటుంది.

దిగజారిన ఆర్థిక పరిస్థితులు..

కోవిడ్ కాలానికి ముందే ప్రపంచంలోని ప్రజలు వారికి తలకు మించిన ఖర్చులతో సతమతమయ్యేవారు. కోవిడ్ తర్వాత ఆ పరిస్థితి మరింత దిగజారింది. వైద్యానికి చేసే ఖర్చులు ఎక్కువయ్యి ప్రపంచంలో కొన్ని కోట్ల కుటుంబాలు రోడ్డు మీద పడ్డాయి. ఆరోగ్యం కోసం మనం ఖర్చు పెట్టాల్సిన వ్యయం 10% కంటే మించుతుంది. అంటే, అది తలకు మించిన ఆర్థిక భారం కిందే లెక్కేయాలి. తీవ్రమైన ఆర్థిక భారం అంటే ఆరోగ్యం కోసం చేసే ఖర్చుల వల్ల ప్రజలు వారి మనుగడకు అవసరమైన వ్యవహారాల్లో %--% తినే ఆహారం, నివాసం, బట్టలు, విద్యపైన పెట్టే ఖర్చులు తగ్గిస్తారు. అలాంటి కుటుంబాల శాతం రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. 2000లో అలా ఆర్థిక భారం ఉన్న కుటుంబాలు తొమ్మిది శాతం ఉంటే, ఇప్పుడు అది 14 శాతానికి పెరిగింది. 2020లో ప్రపంచంలో ప్రతిరోజూ 800 మంది మహిళలు నివారించదగ్గ గర్భం, ప్రసవ సంబంధిత వ్యాధులతో చనిపోయారు. అంటే, ప్రతి రెండు నిమిషాలకు ఒక తల్లిని ఈ ప్రపంచం కోల్పోయింది.

ఆరోగ్య హక్కు చట్టం..

అన్నింటికీ మించి 'ఆరోగ్య హక్కు చట్టం' అత్యవసరం. ఎవరికైనా ఆరోగ్య సమస్య వస్తే అందుకు వైద్యం చేయించుకోవడం అనేది హక్కుగా ఉండాలి. ఎలాంటి అసమానతలు లేకుండా అందరికీ ఒకేవిధమైన వైద్యం అందాలి. ఆ విధంగా ఒక చట్టం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. దీన్ని ప్రజారోగ్య వేదిక ప్రధానంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. ఇన్సూరెన్స్‌లు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో కార్పొరేట్ ఆసుపత్రులకు ఖర్చుపెట్టేకన్నా.. ఆ మొత్తాన్ని ప్రజలందరికీ సమయానికి వైద్యం అందేలా చూడాలి. అది ప్రతి పౌరుని హక్కుగా ఉండాలి.

యుహెచ్‌సి డే 2023 థీమ్

అందరికీ ఆరోగ్యం.. చర్యలు తీసుకోవడానికి ఇదే సమయం. ప్రపంచ దేశాలన్నీ ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందుబాటులోకి తేవాలని మరోసారి నిర్ణయించుకున్న సందర్భంగా, ఆ దిశలో తిరిగి ప్రయాణించడానికి తక్షణ మరియు స్పష్టమైన అడుగులు వేయడానికి ఇదే సమయం.

హైదరాబాద్
ఆదివారం, 17
డిసెంబర్ 2023
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com

AN S.S. CREATIONS & SUNIEL NARA
#SESH EX SHR
PRODUCED BY SUPRIYA

దర్జాగా ఫొటోలకు పోజులిచ్చిన అనసూయ భరద్వాజ్..

'శేష్ ఎక్స్ శృతి' నుంచి శృతి హాసన్ పోస్టర్ రిలీజ్

టాలీవుడ్ యాక్టర్ అడివి శేష్ గూడాచారి-2 సినిమాతో పాటు చాలా ఏళ్ల గ్యాప్ తర్వాత ఓ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రాజెక్ట్ చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ కొత్త ప్రాజెక్ట్ ద్వారా షనియల్ డియో అనే కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం కానుండగా.. శృతి హాసన్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా టైటిల్‌ను డిసెంబర్ 18న అనౌన్స్ చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇక ఈ పోస్టర్‌లో శృతి హాసన్ ఉండగా.. "ఆమె కోపంగా ఉండడానికి అతడి ఫైర్ కారణం". అని పోస్టర్‌కు క్యాప్షన్ ఇచ్చారు.

తప్పుతెలుసుకొని బాధపడ్డా.. తల్లిని తలచుకొని భావోద్వేగానికి గురైన జాన్వీ

ఇటీవల ముంబయిలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న యువ కథానాయిక జాన్వీకపూర్ తన తల్లి దివంగత శ్రీదేవిని తలచుకొని భావోద్వేగానికి గురైంది. తొలి చిత్రం 'ధడక్' షూటింగ్ సమయంలో అమ్మను లొకేషన్‌కు రావొద్దని చెప్పానని, తన నిర్ణయం తప్పని కొంతకాలానికి అర్థం చేసుకున్నానని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఈ భామ హిందీతో పాటు దక్షిణాదిలో కూడా సత్తా చాటడానికి సిద్ధమవుతున్నది. ఎన్టీఆర్ 'దేవర' చిత్రం ద్వారా తెలుగులో అరంగేట్రం చేస్తున్నది. జాన్వీకపూర్ మాట్లాడుతూ 'మా అమ్మకు ఉన్న పేరుప్రతిష్టల కారణంగానే నాకు అవకాశాలు వస్తున్నాయని అందరూ అనుకునేవారు. అందుకే అమ్మను షూటింగ్ లొకేషన్‌కు రావొద్దని చెప్పాను. వారసత్వం తాలూకు ఎలాంటి ఛాయలు లేకుండా నా సొంతంగా ఎదగాలని ప్రయత్నించాను. అదే సమయంలో నాలో ఏదో తెలియని అభద్రతా భావం ఉండేది. అంచనాలను అందుకోవాలనే ప్రయత్నంలో ఒత్తిడికి గురయ్యేదాన్ని.

తెలుగులో కలిసిరాకున్నా తమిళంలో సత్తా చాటుతున్న మంగళూరు సోయగం

'ఉప్పెన' చిత్రంతో తెలుగులో అరంగేట్రం చేసిన మంగళూరు సోయగం కృతిశెట్టికి..ఆ తర్వాత చేసిన సినిమాలేవీ కలిసి రాలేదు. అయితే తమిళంలో మాత్రం సత్తా చాటుతున్నది. తాజాగా ఈ భామ అక్కడ భారీ అవకాశాన్ని దక్కించుకుంది. 'లవ్ టుడే' ఫేమ్ ప్రదీప్ రంగనాథ్‌తో కలిసి ఓ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో నటించబోతున్నది. అగ్ర దర్శకుడు విఘ్నేష్ శివన్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాకు 'లవ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. గురువారం చెన్నైలో ఈ సినిమా ప్రారంభమైంది. త్వరలో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. ఈ సినిమా తన కెరీర్‌లో ప్రత్యేకమని, పూర్తి స్థాయి ప్రేమకథా చిత్రంలో నటించడం ఆనందంగా ఉందని కృతిశెట్టి చెప్పింది. రామ్ నటించిన 'ది వారియర్' చిత్రంతో తమిళ చిత్రసీమలో ఎంట్రీ ఇచ్చిన కృతిశెట్టి అక్కడ చక్కటి అవకాశాలను అందిపుచ్చుకుంటున్నది. కార్తి, జయం రవి వంటి అగ్ర హీరోల చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్నది.

91.1 FM
Radio City

నిండు నూరేళ్ల అదృష్టం!

ఎవరైనా కథానాయిక పాత్రలు కలగంటారు. హీరోయిన్ క్యారెక్టర్‌లో హీరోతో ప్రేమాయణం నడపాలని, కోడలుపిల్లగా అత్త పాత్ర అభిమానం సంపాదించాలని కోరుకుంటారు. జీ తెలుగు 'నిండు నూరేళ్ల సావాసం'లో కీలక పాత్ర పోషిస్తున్న లావణ్య రావ్ మాత్రం ప్రతినాయికగానే పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నారు. ఆ కన్నడ కాంత చిన్నతెర ప్రయాణం ఆమె మాటల్లోనే.. మాది బెంగళూరు. అమ్మ కన్నడ వనిత. నాన్న మహారాష్ట్ర వ్యక్తి. అలా, కన్నడ-మరాఠీ భాషల మీద పట్టు వచ్చేసింది. తెలుగు నేర్చుకోడానికి మాత్రం కొంత సమయం పట్టింది. ఓ కన్నడ సినిమాలో హీరోయిన్‌గా చేశాను. తెలుగులో 'ముత్యాల ముగ్గు' సీరియల్‌తో నా చిన్నతెర కెరీర్ ప్రారంభమైంది. అందులో నాది నెగెటివ్ రోల్. మధ్యలో 'రామసక్కని సీత' చేశాను. 'ముక్కుపుడక' చేస్తున్నాను. నెగెటివ్ రోల్ ఇచ్చే కిక్కే వేరు. నిజానికి మనోహరి పాత్రను మహేశ్వరి అనే నటి చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల ప్రాజెక్ట్ నుంచి తప్పుకొన్నారామె. ముందు నుంచీ నేను 'నిండు నూరేళ్ల సావాసం' సీరియల్ ఫాలో అవుతున్నాను. ఆ పాత్ర నేను చేస్తే ఎలా ఉంటుంది? అనుకునేదాన్ని. అంతలోనే అవకాశం వెతుక్కుంటూ వచ్చింది. మేకప్ వేసుకుంటున్నప్పుడు ఎంత ఆనందంగా అనిపించిందో!

పడమటి కేశవాపూర్ ఎంపీటీసీ సక్కుబాయిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

జనగా, మఅక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా జనగామ నియోజకవర్గం, చల్లా సక్కుబాయి, ఎంపీటీసీ, వయస్సు 82 సంవత్సరాలు, పడమటి కేశ్వాపూర్ ఎంపీటీసీ, బచ్చన్నపేట మండలం , జనగామ జిల్లా గత వారం రోజులగా గుండె నొప్పితో రష్ హాస్పిటల్ చికిత్స పొందుతూ నిన్న ఒక స్టంట్ వేయించుకొని కోలుకోవడానికి అవస్తపడుచున్న సందర్భంగా గౌరవ మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి , సందర్శించి వారికి వారి కుటుంబ సభ్యులకు మనొధైరాన్నిచ్చారు. వారి వెంట చల్ల సక్కుబాయి కుమారుడు చల్ల శ్రీనివాసరెడ్డి, చల్ల తిరుపతిరెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

బైక్ కి నిప్పంటించి దద్ధం చేసిన గుర్తు తెలియని దుండగులు

- లక్ష్మాపురంలో గ్రామంలో ఘటన
- స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- రంగంలోకి డాగ్ స్క్వాడ్ మరియు క్ల్యూ టీమ్

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

గుర్తు తెలియని వ్యక్తులు బైక్ కి నిప్పంటించి దగ్ధం చేసిన ఘటన మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో చోటు చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బత్తుల కృష్ణ గౌడ్ కి సంబంధించిన బైక్ ను రోజువారీగా తన కార్యక్రమాలు ముగించుకొని ఇంటి ముందు ఉంచారు. శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు దానికి నిప్పు పెట్టీ పారిపోయారు. అర్ధరాత్రి సమయంలో మేలుకోవ రాగా ఏదో శబ్దం వినిపించి, బయట ప్రాంతంలో వెలుతురుగా కనిపించడం వల్ల బయటకు వెళ్లి చూడడంతో తన బైక్ కాలిపోతుండడంతో హుటా హుటిన కుటుంబ సభ్యులతో కలిసి నీళ్లతో మంటలు చల్లార్పడం వల్ల తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయంపై బత్తుల కృష్ణ స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా పోలీసులు ఘటన ప్రదేశానికి చేరుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇంతటి అగత్యానికి పాల్పడిన వారిని కనిపెట్టేందుకు రంగంలోకి డాగ్ స్క్వాడ్ మరియు క్ల్యూ టీమ్ వాళ్లు చేరుకొని ఆధారాలు సేకరణ కోసం గాలింపు చర్యలు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. నన్ను రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారని, ఈ ఘటనకు కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులకు విద్యార్థిని, విద్యార్థులకు సూచనలు

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పడమటికేశవపూర్, ప్రాథమిక పాఠశాల పడమటి కేశవాపూర్ లను రాష్ట్ర పరిశీలక ,బృందం సభ్యులు రాష్ట్ర కోర్డినేటర్ మంగ తాయారు, రమేష్ , కొమురయ్యలు, సందర్శించారు.ఉన్నతి, ఫండమెంటల్ లర్నింగ్ న్యూమరసి మీద విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు, విద్యార్థిని ,విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. వీరితోపాటు మండల నోడల్ అధికారి డి. వి.ల్. న్.మూర్తి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చలపతి రెడ్డి ,రజిత, జ్యోతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో స్పెషల్ సమ్మరీ రివిజన్

నూతన ఓటర్ నమోదు పై మార్పులు చేర్పులు

బూతు లెవల్ అధికారుల విధులు అంశాలపై శిక్షణ

జనగామ కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

జనగామ, అక్షిత ప్రతినిధి:

శనివారం నాడు, జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగామాస్టర్ ట్రేనర్స్ కు శిక్షణ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి హాజరైన, జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా నూతన ఓటరు నమోదు మార్పులు, చేర్పులు (బిఎల్ఓ) బూతు లెవెల్ అధికారుల విధులు తదితర అంశాలపై ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతుందని, ఏఎల్ఎంటిఎస్, కు శిక్షణ ఓటర్ జాబితా తయారీ లో బూత్ స్థాయి అధికారి పాత్ర , విధుల బాధ్యతల గురించి శిక్షణ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. భారత ఎన్నికల సంఘం , తెలంగాణ రాష్ట్రం ఎన్నికల అధికారి ఆదేశాల మెరకు ఈరోజు అసెంబ్లీ స్థాయి మాస్టర్ త్రైనర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బూత్ స్థాయి అధికారి ఓటర్ గా నమోదు చేయడానికి, మార్పులు, చేర్పులు గురించి ఏ యే ఫారాలు నింపాలి , గృహ సందర్శన సమయం లో ఓటరు నమోదు తీసుకోవాల్సిన ధృవ పత్రాలు ఏమి అవసరం, తొలగించడానికి ఏ ఫారం వినియోగించాలి. తొలగించాలంటే ఏయే ధృవ పత్రాలు అవసరం , మార్పులు, చేర్పులకు ఏ ఫారం వాడాలి అనేదానిమీద శిక్షణ ఇచ్చారు.బూత్ స్థాయి అధికారి గురించి కొన్ని ముఖ్యమైన వివరాలుప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 లోని 13బి(2) క్రింద ఈ బూత్ స్థాయి అధికారులను ప్రభుత్వ, సెమీ గవర్నమెంట్ మరియు స్థానిక సంస్థల నుంచి నియమించాలి.క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారి ఎన్నికల కమిషన్ యొక్క ప్రతినిధి గా వ్యవహరిస్తారు. ఈ అధికారులు తనకు కేటాయించిన పోలింగ్ ప్రాంతానికి సంబంధించిన ఫీల్డ్ లో ఉన్న వాస్తవిక సమాచారం సేకరణ, పౌరుల నుండి రిజిస్ట్రేషన్ ఫారాలు యొక్క సేకరణ మరియు రివిజన్ ప్రాసెసింగ్ వంటి కార్యక్రమాలు చేస్తారు.అతడు ఆమె ఓటర్ జాబితాకు సంబంధించిన విషయాల్లో స్థానిక ప్రజలకు మార్గదర్శిగా తత్వవేత్తగా మరియు స్నేహితుడిగా వ్యవహరిస్తారు. సమాచార సేకరణ ఫీల్డ్ వెరిఫికేషన్ మరియు అర్హులైన ఓటర్లు చనిపోయిన ఓటర్లు గుర్తించడం, అక్కడికి కొత్తగా నివసించడానికి వచ్చిన ఓటర్లు అందరి సమాచారాన్ని మరియు ఎన్నికల యొక్క మొత్తం పర్యవేక్షణ బి ఎల్ ఓ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ తో కలిసి బాధ్యత వహిస్తారు.ఒక స్మార్ట్ బిఎల్ఓ ఫారాలు మరియు ఇతర సమాచారం సబ్మిట్ చేయడానికి బి ఎల్ ఓ యాప్ వాడతారు.ఈ శిక్షణ తరగతులలోట్రైనింగ్ నోడల్ అధికారి జెడ్పి సీఈవోఅనిల్ కుమార్ ,మాస్టర్ ట్రైనర్లు సురేందర్ రెడ్డి, కోటయ్య, రామరాజు, జితేందర్ రెడ్డి, ఎలక్షన్ సూపరెంట్ శ్రీనివాస పాల్గొన్నారు.

తెలంగాణలో కార్ ఇన్ ఆటో మార్ట్ కు అరుదైన పురస్కారం

-తెలంగాణ బిజినెస్ అవార్డు 2023 సాధించిన కార్ ఇన్ ఆటోమార్ట్

-ఖమ్మానికి అవార్డు పట్ల పలువురి హర్షం

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

CAR IN AUTOMART
Car in
#AAT

ఏషియన్ అరబ్ ట్రేడ్ ఛాంబర్ అఫ్ కామర్స్ అద్వర్యం లో హైదరాబాద్ లో శనివారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా మోస్ట్ ప్రామిసింగ్ యాక్సెసరీస్ స్టోర్ 2023 అవార్డు ఖమ్మం నగరంలోని ప్రముఖ కార్ యాక్సెసరీస్ షోరూం కార్ ఇన్ ఆటోమార్ట్ కైవసం చేసుకుంది.నిర్వాహకులు ఏషియన్ అరబ్ ట్రేడ్ ఛాంబర్ అఫ్ కామర్స్ ఛైర్మెన్ అబ్ద్ అల్ ముఖధ్దిస్ చేతుల మీదుగా కార్ ఇన్ ఆటోమార్ట్ అధినేత అబ్దుల్ అజీమ్ ఈ అవార్డు ను ఇటీవల హైదరాబాద్లో అందుకున్నారు.ఈ సందర్భంగా కార్ ఇన్ ఆటో మార్ట్ సంస్థల అధినేత చైర్మెన్ మహమ్మద్ అబ్దుల్ అజీమ్ (ఎన్నారై పారిశ్రామికవేత్త) మాట్లాడుతూ దశాబ్దకాలానికి పైగా ఖమ్మం నగరం తో పాటుగా హైదరాబాద్ లో కూడా తమ సేవలు అందిస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతున్న క్రమంలో ఈఅవార్డు రావడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ అవార్డు లభించడం పట్ల తన బాధ్యత మరింత పెరిగిందని కస్టమర్లకు మెరుగైన సేవలు అందించే దిశగా తమ సంస్థ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ తరపున అబ్దుల్ అజీమ్ నసీం జహీర్ అజహర్ నాసర్ తదితరులు పాల్గొన్నారు.ఖమ్మానికి చెందిన సంస్థ ఒక రాష్ట్ర స్థాయి అవార్డు సాధించటం ఎంతో సంతోషం అని ప్రస్తుతం ఖమ్మం నగరం కూడా వ్యాపార రంగం లో హైదరాబాద్ విజయవాడ నగరాలకు దీటుగా సేవలు అందిస్తుందని చెప్పటానికే ఇదొక నిదర్శనం అని ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎమైన్ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ ఛైర్మెన్ కొమ్ముల రాకేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంలో నగరానికి చెందిన నగర ప్రముఖులు వైద్యులు వివిధ వ్యాపారాలకు చెందిన వారు వసీం అబ్దుల్ వాహెద్ ఖయ్యుమ్ అఫ్రోజ్ మున్వర్ అష్రీఫ్ బోడేపూడి రాజా మోతుకూరి శ్రీనివాస్ అబ్దుల్ రాఫాయ్ డాక్టర్ సుదర్శన్ రావు పారుపల్లి నాగేశ్వర్ రావు టియూడబ్ల్యూజే (టిజేఎప్) ఎలక్ట్రానిక్ మీడియా ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జర్నలిస్ట్ జానిపాషా తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

సోమిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి దయాకర్ రావు...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా కోడకండ్ల మండలంలోని పాకాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు కడిపికొండ సోమిరెడ్డి (62) శుక్రవారం నాడు యాక్సిడెంట్ లో మరణించిన విషయం తెలుసుకుని జనగామ ఏరియా ఆసుపత్రిలో సోమిరెడ్డి మృతదేహాన్ని చూసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కంటతడి పెట్టుకున్నారు. సోమిరెడ్డి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశాడని, అతని మృతి నన్ను ఎంతో కలచివేసింది అని మాజీ మంత్రి అన్నారు, అక్కడే ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

పొలాల్లో నాటు వేసే పద్ధతిని రైతులను అడిగి తెలుసుకున్న విద్యార్థులు

అక్షితన్యూస్ ఘట్కేసర్ శనివారం 16

OPPO Reno8 T 5G

హైదరాబాద్ అంబర్ పేట్ స్వామి దయానంద్ ఐ స్కూల్ విద్యార్థులు పాఠ్యపుస్తకంలో భాగంగా అగ్రికల్చర్ టూర్ నిమిత్తం ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ విలేజ్లో పంట పొలాల్లో సందడి చేశారు రైతులతో మాట్లాడి వరి చేనులో నాటు వేసే పద్ధతులు సేంద్రియ ఎరువులు వాడకం మరియు రసాయన ఎరువుల వల్ల నష్టాలు కలుపు మొక్కల గురించి రోజు రైతు పడే కష్టాలు విద్యార్థులు రైతులను శనివారం అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు పంట పొలాన్ని ప్రత్యక్షంగా చూసి ఆనందంతో మునిగి పోయారు ద్యార్థులు రైతులతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు తదంతరం రంగనాయక స్వామి ఆలయాన్ని విద్యార్థులు దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో దయానంద హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ (ఎన్ ఎ సి) మహిళా కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండలంలోని ,పల్లివాడ గ్రామంలో శనివారం ఎన్ ఎ సి ఆధ్వర్యంలో 19 నుండి 35 సంవత్సరాలు ఉన్న మహిళలకు వారి యొక్క జీవన ఉపాధి కోసం మరియు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా 90 రోజులపాటు ఉచిత కుట్టు మిషను శిక్షణలో భాగంగా శనివారం గ్రామ సర్పంచ్ కడమంచి సంధ్యా స్వామి మహిళలకు , టిషర్స్ , టైలర్ కు సంబంధించిన వివిధ వస్తువులతో పాటు స్టేషనరీలను పంపిణీ చెయ్యడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని , ఇందులో భాగంగానే ఈ ఉచిత శిక్షణలో నమోదు చేసుకున్న సర్టిఫికెట్ పొందిన వారు తమ ఉపాధి మెరుగుపరుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ పెద్దలు దండిగా అంజయ్య ,వార్డు మెంబర్ ఉమారాణి ఎన్ ఎ సి (సి జి ఎస్)డెమో ఏనుగు నవ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు ..

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బైకని స్వామి కుతురు వివాహం స్థానిక జెపి గార్డెన్ లో శనివారం జరిగింది. వివాహ వేడుకకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, బత్తుల కృష్ణ, మాదురి జ్యోతి, కడమంచి సంధ్య స్వామి,మేకల మల్లేశం, మేడి మల్లయ్య, చిల్లర కైలాసం,నాగులంచ నరేశ్, నాంపల్లి నర్సింహ్మా, మహేశ్,లింగస్వామి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 17 డిసెంబర్ 2023
పేజీలు : 8

దాగి ఉన్న ప్రతిభను వెలికితీత

వార్త 8లో

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు

- నిర్వహించిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ
- ముఖ్య అతిథిగా సంస్థ డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి

వార్త 8లో

సీఎం దృష్టిలో చిన్న పత్రికల సమస్యలు

త్వరలోనే మోక్షం ఎమ్మెల్యే గడ్డం వివేక్

4లో

ఆటో డ్రైవర్ల నిరసన

వార్త 8లో

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి నూతన శోభ

త్వరలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రవేశం

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ ఎమ్మెల్యేగా ఎన్నికైన బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ క్యాంప్ కార్యాలయం ప్రవేశానికి భవనాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఈ నెల 3న శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఈ నెల 7న మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ఖాళీ చేశారు. అప్పట్లో భవనం నిర్వహణ బాధ్యతలను ఆర్ అండ్ బీ అధికారులు చూశారు. మరమ్మతు పనులు ఈ సారి ఆర్ అండ్ బి అధికారులకు అప్ప జెప్పకుండ ఎమ్మేల్యేనే పనులు చేయిస్తున్నారు. భవనం కలరింగ్, విద్యుత్ వైరింగ్, లైట్ల అమరిక, ఎసిల అమరిక, కుర్చీలు, బల్లలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 18న గాని 19 క్యాంపు కార్యాలయ ప్రవేశం ఉంటుందని ఎమ్మెల్యే వర్గాలు తెలిపాయి.

ఆటోరిక్షా కార్మికుల ర్యాలీ

వార్త 2లో

ప్రజలందరి జీవితాలలో వెలుగులు

వార్త 2లో

శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

వార్త 8లో

స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలి

వార్త 8లో

ఆటోరిక్షా కార్మికుల ర్యాలీ

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

ఆటోరిక్షా కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ బి. చెన్నయ్యకు వినతిపత్రం సమర్పించారు. స్థానిక ఎన్ఎస్పి క్యాంపు మైదానం నుండి ఆటోరిక్షా డ్రైవర్లు, కార్మికులు ర్యాలీ ప్రారంభించి రైతు బజార్, ఆర్టీసి బస్టాండ్, సాగర్ రోడ్డు, రాజీవ్ చౌక్, కలాల్వాడ గుండా ఆటోలతో రెవెన్యూ డివిజన్ కార్యాయానికి చేరుకుని ధర్నా నిర్వహించా రు. మహాలక్ష్మి పథకంతో ఆటోరిక్షాలకు తగ్గిందని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మరింత తీవ్రమైందని ఆటోమోటార్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి. నాజర్ అలీ మీర్జా అన్నారు. రుణాలు తీసుకుని ఆటోలు నడుపుతున్న పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఆయన అన్నారు. ఉపాధి తిన్నందున రూ. 15,000లు భృతి ఇవ్వాలని ఆర్డీఓ బి. చెన్నయ్యకు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఆటో మోటార్స్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని, సంవత్సరానికి రూ. 12, 000ల పథకం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఎండి. పర్వేజ్, రాములు, మట్టయ్య, సోమయ్య, సుందర్, మౌలాలి, జహంగీర్ అలీ, సయ్యిద్, కోటయ్య, సలీం, శీను, సయ్యద్, గ్వాస్, ఆకుల శిను, సైదులు, జానకిరాములు పాల్గొన్నారు.

30 న లోక్ అదాలత్

యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎ. జయరాజు డిసెంబర్ 30వ తేదిన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ పై జిల్లాలోని న్యాయమూర్తులు, పోలీసు, జిల్లా పరిపాలన యంత్రాంగం మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమీక్ష సమావేశాన్ని మరియు భూ సేకరణ కేసుల పరిష్కారానికై జాయింట్ కలెక్టర్ ఎ. భాస్కర్ రావుతో ప్రత్యేక సమావేశాన్ని ఈరోజు నిర్వహించారు. ఈ కార్యాక్రమములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎ. జయరాజు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికై తరుచుగా సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నట్లు, కేసుల పరిష్కారానికి ప్రజలకు తగు సమాచారం ఇచ్చి వారి కేసులును పరిష్కరించుకొనే విదంగా కృషి చేస్తున్నట్లు, దీనికై ఇప్పటికే అన్ని కోర్టు ప్రాంగణాలలో ప్రి సిట్టింగ్స్ ఏర్పాటు చేసామని తెలిపి న్యాయవాదులు, పోలీసు, ఎపిపిలు, జిల్లా యంత్రాంగం అందరు బాగస్వాములై రాజీ పడతగు కేసులు పరిష్కరిస్తే తద్వారా కక్షిదారులు నేర ప్రవృత్తిలో మార్పు చెంది సమాజ శ్రేయ్యసుకు దోహద పడటమే కాక నేర స్థాయి ఎక్కువఉన్న కేసులకు అధిక ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంటుందని తెలిపి పోలీసు మరియు పి. పి లకు తగు సూచనలు చేసారు. దాదాపు మొత్తంగా 4700 కేసులను గుర్తించి వాటిని పరిశరించే విదంగా అన్ని విధాల కృషి చేస్తున్నట్లు, బ్యాంకులు, బి ఎస్ ఎన్ ల్ సంస్థలు ప్రి లిటిగెషనుల ద్వారా పరిష్కరించుకోవటానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు మరియు ప్రత్యేక సమావేశములో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఎ. భాస్కర్ రావుకు కోర్టులో పెండింగులో ఉన్న భూ సేకరణ వివాదాలను దాదాపు 12 కేసులును పరిష్కారానికై గుర్తించినట్లు, జాతీయ లోక్ ఆదాలత్ లో ఇట్టి కేసులును పరిష్కరించటానికకై తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపి తగు సూచనలు చేసారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి కె. మారుతి దేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జ మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి కె. దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ డి. నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జ జి. కవిత, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రోహిబిషన్ %ం% ఎక్స్ యిజ్ సూపరింటెండెంట్ కె.నవీన్ కుమార్ , భువనగిరి ఎ.సి.పి వెంకట్ రెడ్డి, ఆలేరు ఎ.పి.పి.ఒ పద్మజ, రామన్నపేట ఎ.పి. పి.ఒ ఖాజా నిజాముద్దీన్ , చౌటుప్పల్ ఎ.పి. పి.ఒ అవినాష్, ట్రాఫ్ఫిక్ సి.ఐ.మధుసూదన్, ఇన్స్పెక్టర్ మల్లయ్య, న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్. జైపాల్, జి. శంకర్ మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రామన్నపేట, ఆలేరు, చౌటుప్పల్ న్యాయమూర్తులు పాల్గొన్నారు.

ప్రజలందరి జీవితాలలో వెలుగులు

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

హనుమకొండ, అక్షిత ప్రతినిధి :

వరంగల్ పార్లమెంట్ ఎంపీ ఆస్పిరెంట్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తన కార్యాలయంలో మాట్లాడుతూ నూతన ప్రభుత్వం అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను ప్రారంభించి అదేవిధంగా ఉద్యోగుల డిమాండ్లలో ముఖ్యమైన వాటిని అమలు చేస్తామని ఈరోజు ప్రకటించడం ఉద్యోగుల మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న ప్రేమకు నిదర్శనమని, గత ప్రభుత్వాలు ఉద్యోగులను అణగదొక్కాయని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి,మేనిఫెస్టో లోని ముఖ్యమైన డిమాండ్లు అయినటువంటి సిపిఎస్ రద్దు మరియు పెండింగ్ లో ఉన్న మూడు డిఏలు వెంటనే ఇస్తామని అసెంబ్లీలో ప్రకటన చేయడం జరిగినదని అందుకుగాను డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఉద్యోగస్తులందరి తరుపున ముఖ్యమ ంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు రాష్ట్రంలోని దాదాపు 10లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ కార్మిక వర్గం సంబరాలు చేసుకుంటున్నారని ఉద్యోగుల మిగతా సమస్యలన్నింటివి కూడా త్వరలో నే ప్రభుత్వం పరిష్కరిస్తుందని రామకృష్ణ అన్నారు. ఎన్ని పోరాటాలు చేసినా గత ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయని, ప్రజలందరికీ అన్ని విషయాలలో న్యాయం జరుగుతుందని అం దరి సమస్యలు తొలగి పోతాయని ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని నిరూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో భాస్కర్ ప్రకాష్ శ్రీధర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకి శుభాకాంక్షలు తెలిపిన మార్బుల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఖాసీం

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

హైదరాబాద్ తన చాంబర్ లో వేద పండితుల మంత్రోచ్ఛనాలు ఆశీర్వాదాల మధ్య మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంత్రి బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా ఖమ్మం జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్కే మార్బుల్స్ అధినేత మార్బుల్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ ఖాసీం వారితో పాటు బసవ పున్నయ్య (అడ్వకేట్)ఉత్తమ రైతు నాగిరెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈనెల 21 న దరిపల్లి కాలేజీలో పూల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

పాలిటెక్నిక్ డిప్లమోలో నాలుగో సెమిస్టర్ వరకు ఎటువంటి బ్యాక్లాగ్స్ లేకుండా 2024 లో అర్హత పొందుచున్న పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థిని విద్యార్థులకు డేర్ క్యాంపస్ నందు జరిగే పూల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ లో పాల్గొనాలని ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకై ఉద్యోగ కల్పన కల్పిస్తున్నట్లు దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ తెలిపారు. దేశంలోని ప్రముఖ హిందుస్థాన్ కోకోకోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ఆర్ ప్రతినిధులు మరియు దరిపల్లి ప్లేస్మెంట్ వింగ్ వారి ఆధ్వర్యంలో 2024 లో అర్హత పొందుచున్న పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థినీ విద్యార్థులకు ప్రొడక్షన్ ట్రైని ఉద్యోగముల కొరకు పూల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ ఈనెల 21 న ఉదయం 10 గంటలకు దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డేర్ పాలిటెక్నిక్ కళాశాల) ప్రాంగణం ఖమ్మం బైపాస్ - మహబూబాబాద్ రోడ్ ఖమ్మం సిటీ డేర్ క్యాంపస్ నందు నిర్వహించబడును.

శీతాకాలంలో చైనీయులు పాము సూప్ తాగుతారు.. ఎందుకో తెలుసా..?



అక్షిత న్యూస్ :

సాధారణంగా పామును చూస్తేనే జనం ఆమడ దూరం పరుగులు పెడుతారు. కానీ ఆ దేశంలో మాత్రం శీతాకాలం వస్తే పాములను చంపి, సూప్ చేసుకుని మరీ తాగుతారు. కార్న్ సూప్, చికెన్ సూప్, మటన్ సూప్ గురించి విన్నాం గానీ.. ఈ స్నేక్ సూప్ ఏందీ..? విచిత్రంగా అనుకుంటున్నారా..? కానీ ఇది నిజం. మీరు నమ్మి తీరాల్సిందే. చైనీయులు శీతాకాలంలో పాములను సూప్ చేసుకుని తాగుతారు. మరె ఎందుకో తెలుసా..? తెలియదంటారా..? అయితే వివరాల్లోకి వెళ్దాం పదండి..

కొద్ది కాలం క్రితం పిజ్జా హట్, సెర్ వాంగ్ ఫన్ అనే స్నేక్ ఫుడ్స్ రెస్టారెంట్ కలిసి హాంకాంగ్‌లో స్నేక్-సూప్ పిజ్జా అనే కొత్త వంటకాన్ని సృష్టించాయి. ఈ వంటకం చైనా అంతటా చర్చనీయాంశమైంది. స్నేక్ సూప్ పిజ్జా అంటే.. పిజ్జాతోపాటు ఒక కప్పులో స్నేక్ సూప్ ఇస్తారు. అయితే ఈ కాంబినేషన్ మంచిదేనా.. ఆరోగ్యానికి సురక్షితమేనా..? అనే అనుమానాలు తలెత్తాయి. ఆఖరికి ఆరోగ్యానికి మంచితే అని తేలడంతో దీన్ని అక్కడి ప్రజలు విపరీతంగా ఆస్వాదిస్తున్నారు.

స్నేక్ సూప్ కొత్త వంటకం కాదు

ఈ స్నేక్ సూప్ కొత్త వంటకం కాదట. పురాతన కాలం నుంచే చైనా వంటకాల్లో స్నేక్ సూప్ ప్రధాన వంటకంగా ఉన్నదట. అయితే ఇప్పుడు పిజ్జాతో జతగా తీసుకొచ్చిన స్నేక్ సూప్ పిజ్జా అనేది కొత్త కాంబినేషన్. కాంటోనీస్ వంటకం అయిన స్నేక్ సూప్ చైనాలో బాగా ప్రాచుర్యం పొందింది. ముఖ్యంగా శీతాకాలంలో స్నేక్ సూప్ రుచిగా, మంచి వాసనతో ఉంటుందని ఆ వంటకం నిపుణులు చెబుతున్నారు. అందుకే చైనాలో ఈ స్నేక్ సూప్‌ను ఎక్కువగా శీతాకాలంలోనే ఆస్వాదిస్తారని తెలిపారు. దక్షిణ చైనాలో రెండు వేల ఏండ్ల క్రితమే స్నేక్ సూప్ వంటకాల్లో భాగంగా ఉందని అన్నారు.

ఆరోగ్య ప్రయోజనాలూ మెండు

ఈ స్నేక్ సూప్‌తో ఆరోగ్య ప్రయోజనాలు మెండుగా ఉంటాయట. విటమిన్లు, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయని, నిద్రను మెరుగుపరుస్తుందని, క్యాన్సర్ నివారణకు తోడ్పడుతుందని స్నేక్ సూప్ స్పెషలిస్టులు చెబుతున్నారు. ప్రొటీన్‌లు ఎక్కువగా, కొవ్వులు తక్కువగా ఉండే ఈ వంటకం జీర్ణశక్తిని పెంచడానికి, శరీరంలోని విషాలను తొలగించడానికి కూడా తోడ్పడుతుందని అంటున్నారు. ఈ స్నేక్ సూప్‌కు సంబంధించిన మూల పదార్థాలను 12 గంటలకు పైగా ఉడికించి.. ఆ తర్వాత వాటికి పాము మాంసం ముక్కలు, అల్లం కలుపుతారని తెలిపారు. విష రహిత పాములతోపాటు, విష సర్పాలను కూడా ఈ సూప్ తయారీకి వినియోగిస్తారని చెప్పారు.

ఆదివాసి హక్కుల కోసం కృషి చేస్తా..

పద్దెనిమిదేళ్లపళ్ల కృషి ఫలితంమే తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్

ములుగు, అక్షిత ప్రతినిధి:

ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నూతన రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కామారం గ్రామానికి చెందిన వారు ఆయన ఉద్యమ ప్రస్థానం 18 సంవత్సరాల నుండి కొనసాగుతుంది. 2006 లో ఆదివాసీ విద్యార్థి సంఘం సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండల కమిటీ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికై 2007 లో పూర్వ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి గా ఎన్నికై 2009 లో కాకతీయ విశ్వవిద్యాలయం లో జరిగిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ లో రాష్ట్ర ఉపాధ్యక్షులు గా 2014 లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా అనేక విద్యార్థి తుడుం దెబ్బ ఉద్యమాలు నిర్మాణం చేసి ఆదివాసీ ఉద్యమానికి వెన్ను ముక గా నిలిచి 2017 లో లంబాడీ లు యస్ టి లు కాదు అనే ఉద్యమానికి జీవం పోసి తుడుం దెబ్బను ఒక మిలిటెంట్ ఉద్యమం గా తీర్చి దిద్ది క్యాడర్ లో మనో దైర్యం నింపిన బలమైన ఉద్యమ కార్యాచరణ చేసారు. 2020 లో విద్యార్థి ఉద్యమం నుండి మాతృ సంఘం అయిన తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ ఎన్నికై రాష్ట్రం లో 9 తెగలు 17 జిల్లా కమిటీల నిర్మాణం చేసారు. సీనియర్ నాయకుల యొక్క సలహాల మెరకు 2023న హన్మకొండ లో జరిగిన రాష్ట్ర కమిటీ ఎన్నికలో రాష్ట్ర అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉద్యమం కోసం నిత్యం తిరగటానికి దూరవిద్య లో డిగ్రీ,పిజి పూర్తి చేసి కాకతీయ విశ్వవిద్యాలయం లో 5, 6 షెడ్యూల్ పై మేఘాలయ రాష్ట్రం లో ఖాసి తెగ పై స్వయం పాలన పై పరిశోదన చేసి ఆదివాసీలకు ఉపయోగపడే సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. ఆదివాసీలు అనగరికులు కాదు అని ఈ దేశ మూల వాసులు నాగరికత నిర్మాతలు తొలి శాస్త్ర వేత్తలు సింధు నాగరికత నిర్మాతలు నేటి ఆదివాసీలు అని బలంగా ఈ సమాజం ముందు ఉంచి సైద్యంతిక దృక్పదం కలిగిన యువ పరిశోధకుడు 400 వ్యాసాలు 15 పుస్తకాలు చిన్న వయస్సులో రాసిన ప్రజ్ఞశిలి ఆదివాసీ ఉద్యమంలో 43కేసు లతో నేటికీ కోర్టు ల చుట్టూ తిరుగుతూ ఉద్యమ పంత వీడని అలుపెరుగని బాట సారి ఈ అలుపెరుగని ఉద్యమకారుడు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులుగా అస్తిత్వ ప్రమాదంలో పడిన ఆదివాసీ సమాజ రక్షణ కోసం బలమైన ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని ఆదివాసీ గుడాలు అన్ని ప్రత్యక్షంగా క్షేత్ర పర్యటన చేయాలని ఆదివాసి ప్రజలు కోరుతున్నారు. ఈ ఎన్నిక తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం దృష్టిలో చిన్న పత్రికల సమస్యలు

త్వరలోనే మోక్షం

ఎమ్మెల్యే గడ్డం వివేక్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

చిన్న పత్రికల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టిలో ఉన్నాయని, వాటిపై త్వరలోనే నిర్ణయం తీసుకుం టారని చెన్నూరి ఎమ్మెల్యే గడ్డం వివేక్ తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్, యాదగిరి న్యూస్ ఎడిటర్, ఉమ్మడి నల్గొండ జిల్లా యువజన అవార్డు గ్రహీత కైరంకొండ నవీన్ కుమార్, చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా విజయం సాధించిన గడ్డం వివేక్ ను శాలువతో సన్మానిం చారు. వారికి శ్రీ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి తీర్థప్రసాదం, క్యాలెండర్ 2024 ని అందచేశారు. సీనియర్ జర్నలిస్ట్,యాదగిరి న్యూస్ ఎడిటర్ ఉమ్మడి నల్గొండ జిల్లా యువజన అవార్డు గ్రహీత కైరంకొండ నవీన్ కుమార్ జర్నలిస్టు ఎదుర్కొంటున్న సమస్యలు..... అక్రిడిటేషన్ సమస్యలు..... అలాగే చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే గడ్డం వివేక్ కు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వివేక్ పై విధంగా స్పందించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న జర్నలిస్ట్ లకు ఇంతవరకు ఎలాంటి సమస్యలు పరిష్కారం కాలేదని....... 2014 తెలంగాణ వచ్చిన తర్వాత నైనా వారి సమస్యలు పరిష్కరిస్తారంటే అది కూడా జరగలేదు. కానీ ఇప్పుడున్న మా ప్రభుత్వం కచ్చితంగా జర్నలిస్టులకు సరైన సమయంలో సరైన న్యాయం చేస్తామని ఆయన అన్నారు. ముఖ్యంగా చిన్న పత్రికల తదితర అంశాలు అన్నీ క్షుణ్ణంగా తెలుసు తనకు తప్పకుండా మన ప్రభుత్వంలో జర్నలిస్ట్ ల చిన్న పత్రికల సమస్యలు పరిష్కారం కొరకు సీఎం కృత నిశ్చయంతో ఉన్నారని, సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఆచారన్న మీలాంటి మనిషిని మేము ఎక్కడ చూడలేదన్న

- మీ మంచి మనసుకు మేము ఏమిచ్చిన తక్కువే

- పద్మ అనిల్ ముదిరాజ్ ఉపసర్పంచ్

కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :

తలకొండపల్లి బిజెపి నాయకులు ఢిల్లీ పర్యటనకు బయలుదేరారు ఈ పర్యటనలో భాగంగా మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ఢిల్లీలో నాయకులను రిసీవ్ చేసుకుని ఢిల్లీలో ఉన్న ముఖ్యమైన ప్రదేశాలు చూపిస్తూ తమ విలువైన టైమును నాయకులకు కేటాయించి ఢిల్లీ తెలంగాణ భవనంలో మంత్రులు ఎంపీ ఎమ్మెల్యేలు ఐఏఎస్ ఐపీఎస్ లు భోజనం చేసే తెలంగాణ భవన్లో తనతో పాటు కూర్చున్న పెట్టుకుని భోజనం చేపించారు ఈ సందర్భంగా పద్మ అనిల్ మాట్లాడుతూ మీలాంటి నాయకుడు యుగానికి ఒక్కరే ఉంటారని మీకు మేము ఏమిచ్చిన తక్కువేనని మీమేలును మేము ఎప్పుడు మరువలేం నా జీవితం ఉన్నంత కాలం రాజకీయ ప్రస్తావం నీతోనేనని తలకొండపల్లి ఉప సర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్ అన్నారు.

డెంగ్యూ జ్వరంతో యువతి మృతి.

గరిడేపల్లి అక్షిత న్యూస్.

డెంగ్యూ జ్వరంతో యువతి మృతి చెందిన సంఘటన గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన కడప వినీత, వయసు 29 ఒక సాధారణ కుటుంబంలో పుట్టి ఉన్నత చదువు చదివి (పిజీ) చేసి ఉన్నతమైన ఉద్యోగం కోసం పట్టుదలతో ఎంతో ప్రయత్నాలు చేసి కడకు ఒక ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తున్న యువతి కొద్ది నెల క్రితమే తన తల్లి తండ్రి చనిపోవడంతో తన స్వగ్రామంలో సోదరుల ఇంటి దగ్గరే ఉంటున్న యువతికి డెంగ్యూ జ్వరం,సోకడంతో శనివారం తను మరణించినట్టు కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎంతో పట్టుదలతో కృషిచేసిన వినీత ఉద్యోగం సాధించకుండానే డెంగ్యూ మహమ్మారి బారిన పడి మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు తనతో పాటు ఉన్నత చదువులు చదువుకున్న విద్యార్థినిలు గ్రామస్తులు విచారణ వ్యక్తం చేశారు.

ప్రమాద బీమా చెక్కు అందజేసిన యూబీఐ మేనేజర్ నరేష్

అక్షిత న్యూస్ రాయపర్తి (వర్ధన్నపేట)

వర్ధన్నపేట మండలం కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన భూక్య భారతి (36) ఆగస్టు నెలలో అనారోగ్య కారణాలతో మరణించింది కాగా ఆమెకు ఇల్లంద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎకౌంటు ఉన్నది. బ్యాంకులో అకౌంట్ కలిగిన వారికి కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకంలో ఆమె 436 రూపాయలు చెల్లించి ఇన్సూరెన్స్ చేపించుకున్నది ఆ ఇన్సూరెన్స్ కు సంబంధించిన బీమా రెండు లక్షల రూపాయలను శనివారం రోజు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇల్లంద బ్రాంచ్లో నామిని అయిన భూక్య భారతి భర్త భూక్య మంజి కి యూనియన్ బ్యాంక్ మేనేజర్ నరేష్ అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ నరేష్ మాట్లాడుతూ బ్యాంక్ ఎకౌంటు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం అందించే ఇన్సూరెన్స్ పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనలను అతి తక్కువ ప్రీమియంతో చెల్లించి సభ్యులుగా చేరాలని ఈ ఇన్సూరెన్స్ పథకాల వల్ల సహజ మరణం చెందినట్లయితే జీవన్ జ్యోతి పథకం వల్ల రెండు లక్షల రూపాయలు ప్రమాద మరణం సంభవించినట్లయితే సురక్ష బీమా యోజన పథకం ద్వారా బీమా రూపాయలు రెండు లక్షలు కేంద్ర ప్రభుత్వంవారు అందిస్తున్నారని ఈ పథకాలను బ్యాంక్ అకౌంట్ కలిగిన 18 నుంచి 70 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీస్ నుండి నోడల్ ఆఫీసర్ రవివర్మ వర్ధన్నపేట ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు కమలాకర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కబ్జాలకు పాల్పడితే సహించేది లేదు

దళారుల మాటలు నమ్మి ప్రజలు కొనుగోలు చేసి మోసపోవద్దు ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు కేసులు నమోదు చేస్తాం దుండిగల్ గండి మైసమ్మ మండల తహశీల్దార్ టి.సుచరిత

మేడ్చల్, అక్షిత బ్యూరో :

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో గతంలో 58 59 జీవో.అప్లై చేసుకున్న వారికి పట్టాలు ఓకే మిగతా నిర్మాణాలు కొంతమంది కబ్జాదారులు ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపట్టినట్లు స్థానికుల సమాచారం. ఆర్డీవో దృష్టికి వెళ్ళింది.గాజుల.రామారం దేవేందర్ నగర్ కైసర్ నగర్ తరహాలోని త్వరలోనే పరిశీలన చేసి చర్యలు చేపడతాం అన్నారు.మండల పరిధి పలు సర్వే నెంబర్.లో డి.పోచంపల్లి 317. సాయి పూజ కాలనీ 120/23..120 /21..120/119.. పలు గ్రామాలలో చర్చి గాగిల్లాపూర్ 214. 204.లో మల్లంపేట్ 170.లో బహదూర్ పల్లి 131. 212. బౌరంపేట్ 577.578. దుండిగల్ తండా టూ లో 684.లో ప్రభుత్వ స్థలలలో జోరుగా నిర్మాణాలు జరిగినట్లు సమాచారం. అందింది. ప్రభుత్వ స్థలాల కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని ఎంతటి వారినైనా చట్టపరమైన కేసులు నమోదు చేస్తాం. ప్రకటనలో గండి మైసమ్మ మండల తహశీల్దార్ సుచరిత తెలిపారు.

ఆపద అంటే నేను ఉన్న కోడూరు శివన్న!..

రైతు మినుకూరి బాల్ రెడ్డికి ధైర్యం!...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో రైతు కుటుంబాన్ని ఆదుకున్న కోడూరు శివకుమార్ గౌడ్, కొన్నే గ్రామానికి చెందిన మిణుకురి బాల్ రెడ్డి లక్ష రూపాయల అప్పు చేసి కొన్న పాడి ఆవు మరణించడం తో ఆ రైతు దీన పరిస్థితి తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్. అతని కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం చెప్పి 5000... ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అతని వెంట ఎంపీటీసీ మల్గ సిద్ధిరాములు, ఉమేంతల మల్లారెడ్డి, పసుల రాములు, కొప్పరపు రమేష్ రెడ్డి, పాల్గొన్నారు.

మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జైల్లో ఖైదీలకు అవగాహన సదస్సు

జిల్లా న్యాయ సేవ కార్యదర్శి విక్రమ్

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా కేంద్రంలో మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం రోజు జనగామ జిల్లా జైలులో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ శ్రీ విక్రమ్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగలైట్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది మంచాల రవీందర్ రాగల శ్రీహరి సబ్ జైలర్ కృష్ణ కోర్టు సూపరిండెంట్ సీతారామరాజు తదితరులు ఉన్నారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ శ్రీ విక్రమ్ మాట్లాడుతూ ఖైదీలకు హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయని వాటిని రక్షించుకోవడానికి కోర్టులో జడ్జి గారికి చెప్పాలని న్యాయ వాదులను పెట్టుకుని స్తోమత లేని వారికి ప్రభుత్వం న్యాయవాదిని నియమిస్తుందని దీనినీ అందరూ వాడుకొని తమ హక్కులను కాపాడుకోవాలని చెప్పారు.

STRICT LEGAL ICES AUTHORITY
AON DISTRIC LANGANA STATE
Day"

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇల్లంద వారి ఆధ్వర్యంలో రైతులకు రుణమేళ

అక్షితన్యూస్ రాయపర్తి (వర్ధన్నపేట)

అర్హత కలిగిన ప్రతి ఒక్క రైతుకు రుణం అందించాలనే ఉద్దేశంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పనిచేస్తుందని రైతులకు పంట రుణాలతో పాటు వివిధ రకాలైన రుణాలను అందిస్తున్నామని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీస్ నోడల్ అధికారి రవివర్మ అన్నారు శనివారం రోజు ఇల్లంద వ్యవసాయ మార్కెట్ లోని రైతు వేదికలో ఘర్ ఘర్ కెసిసి కార్యక్రమంలో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇల్లంద శాఖ వారు నిర్వహించిన రైతు సోదరులకు అందుబాటులో రుణాలు అనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవి వర్మ రైతులందరూ బ్యాంకు అందించే రుణాలను పొంది వారి యొక్క అభివృద్ధికి ఉపయోగంచుకొని సకాలంలో తిరిగి చెల్లించాలని రైతులకు సూచించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇల్లంద శాఖ మేనేజర్ నరేష్ మాట్లాడుతూ బ్యాంకులు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటాయని ధనిక బేధ తేడా లేకుండా అర్హులైన వారందరికీ సేవలను అందిస్తామని అన్నారు బ్యాంకుల నుండి రైతులకు, వివిధ వర్గాల ప్రజలకు అందించే అనేక రకాలైన సేవలను గూర్చి ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నిర్వాహకులు కమలాకర్ శ్రీనివాసు లు బ్యాంకులో అకౌంట్ కలిగి ఉన్న 18 నుంచి 70 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి ఖాతాదారు బ్యాంకుల ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన సుకన్య సమృద్ధి యోజన లాంటి పథకాలను వినియోగించుకోవాలని కోరారు.

పంచాయతీ ఎన్నికల నిర్వహణ సిబ్బంది డాటా నమోదు పకడ్బందీగా చేయాలి

-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సిబ్బంది డాటా నమోదు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్ నూతన కలెక్టరేట్ లోని జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో సిబ్బంది చేపడుతున్న డాటా నమోదు ప్రక్రియ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 589 గ్రామ పంచాయతీలకు గాను 5398 వార్డులు ఉన్నట్లు ఇందుకనుగుణంగా వార్డుకు ఒక పోలింగ్ కేంద్రం పెద్ద వార్డులు ఉన్న చోట్ల రెండు పోలింగ్ కేంద్రాల ఆవశ్యకత వుండనున్నట్లు ఆయన అన్నారు. ఓటర్ల సంఖ్య నిర్ధారణ అయ్యాక పోలింగ్ కేంద్రాల సంఖ్య తెలుస్తుందన్నారు. సుమారు 10 వేల మంది ఎన్నికల సిబ్బంది అవసరం ఉంటుందని అందరి డాటా నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. డాటా నమోదులో స్కెల్ హెూదా హెూమ్ టౌన్ రెసిడెన్స్ టౌన్ అన్ని వివరాలు జాగ్రత్తగా చూడాలని మండల విద్యాధికారుల నుండి సంతకంతో నివేదిక తీసుకోవాలని ఆయన అన్నారు. డాటా నమోదు పర్యవేక్షణకు అధికారులను నియమించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్ జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ కలెక్టరేట్ ఏవో అరుణ డివిజనల్ పంచాయతీ అధికారి పుల్లారావు ఇడిఎం దుర్గాప్రసాద్ అధికారులు వున్నారు.

ఈనెల 21 న దరిపల్లి కాలేజీ లో పూల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

పాలిటెక్నిక్ డిప్లమోలో నాలుగో సెమిస్టర్ వరకు ఎటువంటి బ్యాక్లాగ్స్ లేకుండా 2024 లో అర్హత పొందుచున్న పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థిని విద్యార్థులకు డేర్ క్యాంపస్ నందు జరిగే పూల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ లో పాల్గొనాలని ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకై ఉద్యోగ కల్పన కల్పిస్తున్నట్లు దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ తెలిపారు. దేశంలోని ప్రముఖ హిందుస్థాన్ కోకోకోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ఆర్ ప్రతినిధులు మరియు దరిపల్లి ప్లేస్మెంట్ వింగ్ వారి ఆధ్వర్యంలో 2024 లో అర్హత పొందుచున్న పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థినీ విద్యార్థులకు ప్రొడక్షన్ ట్రైని ఉద్యోగముల కొరకు పూల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ ఈనెల 21 న ఉదయం 10 గంటలకు దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డేర్ పాలిటెక్నిక్ కళాశాల) ప్రాంగణం ఖమ్మం బైపాస్ – మహబూబాబాద్ రోడ్ ఖమ్మం సిటీ డేర్ క్యాంపస్ నందు నిర్వహించబడును. తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి ఖమ్మం నల్గొండ మరియు వరంగల్ జిల్లా పరిసర ప్రాంత పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థిని విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

జనగామ కలెక్టర్ ను కలిసిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల):!...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) గా బాధ్యతలు స్వీకరించిన పర్మర్ పింకేశ్ కుమార్ లలిత్ కుమార్,ఐఏఎస్ఈ సందర్భంగా ఆయన, జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య,ను శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనను ప్రత్యేక కలెక్టర్ సుహాసిని, డిఆర్డిఓ పిడి మొగులప్ప, జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, డిఈఓ రాము, సీపీఓ ఇస్మాయిల్, డిఎఓ వినోద్ డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, ఏపిడీ నూరుద్దీన్, తదితరులు కలిసి అభినందనలు తెలిపారు.

కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థి నాయకుని ఎన్నికలు

అక్షిత, చిట్యాల :

చిట్యాల పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 3వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులకు తరగతి గది విద్యార్థి నాయకునికి మరియు పాఠశాల విద్యార్థి నాయకుని ఎంపికకు సంబంధించిన ఎన్నికలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆయా తరగతి విద్యార్థి నాయకుని కి మరియు పాఠశాల విద్యార్థి నాయకునికి రెండు ఓట్లను వేయడం జరిగింది. ఈ ఎన్నికల ఫలితాలు సోమవారం వెల్లడించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ బొడ్డు యాదగిరి తెలిపారు. మన దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఎన్నికలపై విద్యార్థులకు ప్రాథమిక అవగాహన కల్పించడంతోపాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఈ ఎన్నికలను నిర్వహించడం జరిగిందన్నారు..

Children immersion
Sankranthi Celebrations with Bhogi Pallu on Our Kids
JD Lakshminarayana (Ex CBI) Addressing Our Parents
DRDO Scientist Interacting with Children
KTS ELECTIONS(SPL) POLING BOOTH NO-2 VI TO IX
KTS ELECTIONS(SPL) POLING BOOTH NO-2 VI TO IX

స్వీట్ హొమ్, ఇన్ఫ్రా డెవలపర్, పేర్లతో ఘరానా మోసం

రియల్ దందా పేద మధ్యతరగతి చిరు ఉద్యోగులకు ఆశచూపి అన్యాయం చేస్తున్న పట్టింపు లేని పాలకులు ఆర్థిక ఇబ్బందులతో లభో దిభో అంటున్న లబ్ధి దారులు



వరంగల్,అక్షిత బ్యూరో:

ఇబ్బడి ముబ్బడిగా గా వెంచర్లు రియల్ ఎస్టేట్ ఇన్ఫ్రా పేర్లతో సామాన్య మధ్యతరగతి జనాలను చిరు ఉద్యోగులను వలలో వేసుకొని లేనటువంటి లేఅవుట్ స్థలాలను చూపిస్తూ అడ్వాన్స్ గా కొంత మొత్తాన్ని పుచ్చుకొని ప్రాజెక్టు మొదలు కాకముందే దాని నకలు చూపిస్తూ సామాన్య మధ్య పేద తరగతి కుటుంబాలకు చెందినటువంటి ప్రజల దగ్గర ముందే డబ్బులు వసూలు చేసి కొంతకాలానికి మరి ఇంత ధర పెంచినట్లు చెబుతూ వారిని అయోమయానికి గురి చేస్తున్న ఇన్ఫ్రా నిర్వాహకులు ముందు అనుకున్న దర ప్రకారమే మాకు ఇవ్వాలని లబ్ధిదారులు కోరగా మేము ఇవ్వము పెంచిన ధర చెల్లిస్తేనే ఇస్తాము ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోమని బెదిరిస్తున్నటువంటి వైనం ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోని భూపాలపల్లి కొత్తగూడెం రామగుండం మంచిర్యాల హైదరాబాద్ చుట్టూ ఉన్నటువంటి ప్రాంతాల్లో కోకొల్లులుగా జరుగుతున్న కూడా పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం లబోదిబోమంటున్న లబ్ధిదారులు దీని కారణంగా పెట్టిన డబ్బులకు ఇల్లు రాక అప్పు తెచ్చిన కాడ మిత్తిలు కట్టలేక సామాన్య పేద కుటుంబాలు ఇండ్లలో ఘర్షణల వాతావరణం నెలకొంటున్నది ఇది తమకేమీ పట్టదు అన్నట్లుగా రియల్ టర్లు నయా నయాం వలె వ్యవహరిస్తున్నారు ఈ విషయమై కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేసి బాధ్యుల నుండి బాధితులకు తక్షణమే సహాయం అందించి న్యాయం చేయాలని సామాన్య పేద మధ్యతరగతి చిరు ఉద్యోగులు కోరుతున్నారు ఇటీవల రామగుండం కొత్తగూడెం బెల్లంపల్లి మంచిర్యాల వంటి బొగ్గు గనుల ప్రాంతాలు బొగ్గు ఉత్పత్తి చేసే ప్రాంతాల్లో ఉండేటువంటి ఉద్యోగులను తక్కువ ధరల ఆశ చూపి వారిని ముగ్గులోకి దింపుతున్నటువంటి రియల్ టర్ల నుండి వారికి రక్షణ కల్పించి వారికి న్యాయం చేయాలని చిరు ఉద్యోగులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు లేనట్లయితే వారి ఆర్థిక ఇబ్బందులకు తాళలేక మితీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు దాపరిస్తున్నాయి తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్లో చేసినటువంటి ఫిర్యాదులపై స్థానిక పోలీసులు కూడా స్పందించి దీనిపై ఒక కార్యాచరణ రూపొందించి బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

వీధి కుక్కలు చిన్నారులపై.దాడి...

-కమిషనర్. వినతి పత్రం అందజేత...

మేడ్చల్, అక్షిత బ్యూరో :

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బండారి లేఔట్ లో నిన్న 9బి పార్క్ సమీపంలో ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారుల పైన వీధి కుక్కల దాడి ఘటన గురించి శనివారం.బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట మున్సిపల్ కమిషనర్ ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న చిన్నపిల్లల పైన వీధి కుక్కల దాడి ఘటన కాలనీ ప్రజలలో భయాందోళనలకు గురిచేస్తుంది అని కార్పొరేషన్ పరిధిలోని ప్రతి వీధి కుక్క కొరకు ఎబిసి ఎఆర్ వి ప్రోగ్రాం క్రింద దాదాపు 1600 ఖర్చు పెడుతున్న ఇక్కడ ఉన్న అధికారులు ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వలన ప్రతిసారి అభం శుభం తెలియని చిన్నారులు వీధి కుక్కల దాడికి గురి అవుతున్నారు ప్రతి కాలనీ వీధులలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని ఇప్పటికైనా కార్పొరేషన్ పరిధిలో కుక్కల డ్రైవ్ నిర్వహించి వెంటనే చర్యలు చేపట్టాలని అలాగే కాలనీ పరిధిలో పార్కులు, రోడ్లు, మ్యాన్ హోల్స్ పైన మూతలను ఏర్పాటు చేయాలని కమిషనర్.ను కోరగా అతను స్థానికులంగా స్పందించి తగిన చర్యలు వెంటనే తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ చంద్రమౌళి, సచిన్ మాలిక్, శివ యాదవ్ ,ప్రసాద్ ,చందు మరియు ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు..

గ్రామ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్న సర్పంచ్

కొండపాక డిసెంబర్ 16 అక్షిత న్యూస్

ఉమ్మడి కొండపాక మండలం కుకునూరు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ జయంతి నరేందర్, మరియు ఎస్ఎంసి చైర్మన్ మల్లం ఐలయ్య విచ్చేశారు. పాఠశాలలో 380 మంది విద్యార్థులు ఉండగా 200 మంది తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి సత్తయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు రెగ్యులర్గా విద్యార్థుల యొక్క హాజరును, విద్యార్థుల యొక్క క్రమశిక్షణ, విద్యార్థుల యొక్క చదువును పట్టించుకోవాలని కోరారు. ఉన్నతి అనే కార్యక్రమం పాఠశాలలో నిర్వహిస్తున్నారు కాబట్టి దానికి అనుగుణంగా మూడు రకాల బ్యాచులుగా విద్యార్థులను విభజించడం జరిగింది అందులో పర్ఫార్మర్స్, లెర్నర్స్, సపోటర్స్ అని విద్యార్థులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఎవరైతే విద్యార్థులు వెనుకబడి కనీస సామర్థ్యాలు సాధించుటలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో వారిని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమిష్టిగా సమయం కేటాయిస్తూ వారికి కనీస సామర్థ్యాలు సాధించే విధంగా శిక్షణ ఇవ్వవలసిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులకు గ్రామ సర్పంచ్ ప్రత్యేకంగా బహుమతులు %ూజుణ ు౦% ను ప్రధానం చేయడం జరిగింది. తల్లిదండ్రుల సమావేశాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

ZILLA PARISHAD HIGH SCHOOL
KUKUNOORPALLY
APARISHAD HIGH SCHOOL-KUKUNOORPAI

పల్లెకు వచ్చిన ఢిల్లీ సంకల్పయాత్ర

సంకల్పయాత్ర లోకల్ డిస్టిక్ మేనేజర్ శ్రీధర్ ...

- జనగామ జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ...

SBI
CENTRE FOR FINANCIAL LITERACY
VIKSIT BHARAT SANKALP YATRA

జనగామ, అక్షిత ప్రతినిధి:

ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్ బీ ఐ లోకల్ డిస్టిక్ మేనేజర్ శ్రీధర్ , జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ లు తెలిపారు. శనివారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో సర్పంచ్ మేకల కవిత రాజు అధ్యక్షతన భారత్ సంకల్ప యాత్ర సంక్షేమ పథకాలపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా చేపట్టిన సంక్షేమ పథకాల వినియోగంపై సంకల్పయాత్ర స్క్రీన్ పై చిత్ర ప్రదర్శన నిర్వహించారు . కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముఖ్యంగా ఆయుష్మాన్ భారత్ , ప్రధానమంత్రి ఆవాస్ యోజన , ముద్ర లోన్లు , పీఎం ఈజిపి ఉపాధి కల్పన , స్వచ్ఛ భారత్ మిషన్ , స్టాండప్ ఇండియా , ప్రధానమంత్రి ఉజ్వల యోజన గ్యాస్ పథకం , సుకన్య సమృద్ధి యోజన , జన్ ధన్ యోజన , జీవనజ్యోతి యోజన , రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి , కిసాన్ మాన్ ధన్ యోజన , అటల్ పింఛన్ యోజన , జన ఔషధీ పరియోజన , లాంటి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈనెల 30 వరకు గ్రామాల వారిగా సంకల్పయాత్ర కార్యక్రమం లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాము , ఏపీఎం నాగేశ్వరరావు , విపిఎస్ సౌజన్య , మండల ఇండియన్ గ్యాస్ నిర్వాహకులు పులిగిల్ల పూర్ణచందర్ , సర్పంచ్ మేకల కవిత రాజు , ఏఈఓ రాజు , ఐకెపి వివోఏలు , వివో లు పాల్గొన్నారు ...

ఆటో డ్రైవర్ల నిరసన

వరంగల్, అక్షిత బ్యూరో:

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్రీ ఆర్టీసి బస్సుల ప్రయాణం సౌకర్యాన్ని రద్దు చేసి ఆటో డ్రైవర్లు ను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, జాతీయ రహదారి పై నిరసన ర్యాలీ నిర్వహించి ధర్నా రాస్తారోకో నిర్వహించిన ఆటో డ్రైవర్స్ యూనియన్ భాద్యులు.

శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

చేర్యాల,డిసెంబర్ 16 అక్షిత ప్రతినిధి:

చేర్యాల పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ ఆలయంలో శనివారం కొలువు దీరిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు. శ్రీ దుర్గా మాత ప్రతిష్ట ఉత్సవంలో భాగంగా జనగామ కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దంపతులతో కలిసి ఆలయం వద్దకు చేరుకొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకు గారి స్వరూప రాణి శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు, వివిఎంసి వైస్ చైర్మన్ పి వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు మేడిశెట్టి శ్రీధర్, మరియు నాయకులు ఏ శ్రీధర్ రెడ్డి, రమేష్, మంచాల చిరంజీవులు, దాసరి శ్రీకాంత్, సంజీవులు,సుదర్శన్, తదితర నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలి

అక్షిత న్యూస్ మాడుగులపల్లి:

మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఉమ్మడి మండల పిఎసిఎస్ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడవద్దు అని రేపు జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేసే స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపు కె పని చేయాలని అన్నారు అనంతరం మాడుగులపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లంల ఏడుకొండలు మాట్లాడుతూ జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచి, వార్డు మెంబర్ మండలంలో జరుగు స్థానిక సంస్థల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని అన్నారు.

అయ్యప్పస్వామి పూజలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :

మాడ్గుల మండలం కోల్కులపల్లి గ్రామంలో మట్ట వెంకటేష్ స్వామి నిర్వహించిన అయ్యప్పస్వామి పూజలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో బట్టు ధర్మ రెడ్డి, భూపతి రెడ్డి,శివ, జంగయ్య, పాండు, పెద్దిరాజ్, ,చంద్రశేఖర్ రెడ్డి, గురువయ్య, రాజశేఖర్ సతీష్, సుమన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు

INDIA INTERNATIONAL SCIENCE FESTIVA 20
OUTREACH PROG
@ GHS RAMAN
Yadadri Bhuvanagi
on 16th Decembe
INSTITUTE OF CH TECHNOLOGY

- నిర్వహించిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ

- ముఖ్య అతిథిగా సంస్థ డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ ను వచ్చే నెల జనవరిలో నిర్వహిస్తున్న సందర్భంగా హైదరాబాదులో తార్నాక కేంద్రంగా గల ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో శనివారం నాడు రామన్నపేట మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేను ఈ పాఠశాలలోనే ప్రాథమికొన్నత విద్యను అభ్యసించి ఈ సంస్థ డైరెక్టర్ స్థాయికి ఎదిగానని ఆనంద వ్యక్తం చేశారు. విద్యార్థులలో శాస్త్రీయ వైఖరిని పెంపొందించడానికి సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ఇలాంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారు ఇన్నోవేషన్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. నీటి వృధా నిర్వహణ, పంట పురుగుల నివారణ పద్ధతులు, మెగ్నీషియం బ్యాటరీ, పేపర్ హెూల్డింగ్ మైక్రోస్కోప్లను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో మండల కేంద్రంలోని ఆయా పాఠశాలల నుండి సుమారుగా 200 పైగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శనలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సీనియర్ శాస్త్రవేత్తలు వత్సల రాణి, వెంకట మోహన్, డాక్టర్ కే.రాజేందర్ రెడ్డి, మండల విద్యాధికారి వి.శ్రీధర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ భరత్ కుమార్, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శేషాచారి, సుదర్శన్ రెడ్డి, జరేనా బేగం, విజయ, రాణి, సైదులు రెడ్డి, సేవసాదు, మండల నోడల్ ఆఫీసర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

దాగి ఉన్న ప్రతిభ వెలికితీత

యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని స్పోర్ట్స్ మీట్ లో భాగంగా శనివారం నాడు 10 నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలకు (బాలురు o బాలికలు), మరియు 17 నుండి 35 సంవత్సరముల పైబడిన స్త్రీ, పురుష దివ్యాంగులకు రన్నింగ్, చెస్, క్యారమ్స్, షాట్పుట్ మొదలైన ఆటల పోటీలను జిల్లా మహిళ శిశు దివ్యంగుల, వయోవృద్ధుల సంక్షేమ అధికారి అన్నపూర్ణ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ఉదయం 10:30 గంటలకు జిల్లా సంక్షేమ అధికారి జి. అన్నపూర్ణ జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ.. వైకల్యం గల వ్యక్తులు క్రీడలలో పాల్గొనే హక్కును గుర్తించి దివ్యాంగులకు క్రీడా ప్రోత్సాహం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిర్వహిస్తుంది. వైకల్యం కల వ్యక్తులందరిలో దాగివున్న ప్రతిభను సామర్థ్యాన్ని వెలికితీయుట కొరకు క్రీడలు సహకరిస్తాయి. వైకల్యం గల వ్యక్తులకు వారి వారి వైకల్యాన్ని బట్టి క్రీడలను నిర్వహించామని తెలిపినారు. ఎక్సైజ్ సూపర్డెంట్ నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ.. ఆటలు ఆడటం వల్ల మానసిక దారుఢ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని తెలిపినారు. కార్యక్రమంలో స్వరాజ్యం రేఖల (సిడిపిఓ) భువనగిరి, కార్యాలయ సూపర్డెంట జి. శశికళ, కార్యాలయం 12 మంది పి..ఈ.టి. లు., దివ్యాంగ సంఘాల వారు, దివ్యాంగ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.